RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 339 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

ఆదివారం 30, ఏప్రిల్ 2023

## పేదప్రజల కోసమే తొలి సంతకం



హైదరాబాద్, (ప్రజా మంటలు): హైదరాబాద్ నగరంలో లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ మార్గదర్శకాల ఫైలుపై నూతన సచివాలయంలో తొలి సంతకం చేయనున్న మంత్రి కేటీఆర్. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ నూతన సచివాలయ భవనంలో తనకు కేటాయించిన కార్యాలయంలోకి రేపు మంత్రి కేటీఆర్ అడుగుపెట్టబోతున్నారు. నూతన సచివాలయం మూడో అంతస్తు లోని కార్యాలయం నుంచి మంత్రి కేటీఆర్ ఇకనుంచి తన విధులను నిర్వర్తించ నున్నారు. చారిత్రాత్మకమైన నూతన సచివాలయం నుంచి తన విధులను ప్రారంభించనున్న సందర్భంగా మంత్రి కేటీఆర్ రేపు అత్యంత కీలకమైన ఫైలు పైన మొదటి సంతకం చేయనున్నారు. హైదరాబాద్ నగరంలో జీహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన మార్గదర్శకాల ఫైలుపైన మంత్రి కేటీఆర్ తొలి సంతకం చేయనున్నారు.

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



# నేడే సచివాలయ ప్రారంభోత్సవం

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి వేముల
- నేడు ట్రాఫిక్ ఆంక్షలు..పార్కుల మూసివేత

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజా మంటలు): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంను ఆదివారనాడు కెసిఆర్ ప్రారంభించనున్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసిన పోలీసులు ఎలాంటి అవాంఛనీ ఘటనలు జరక్కుండా పర్యవేక్షిస్తున్నారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి వేమలు ప్రశాంత రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆయన పలుమార్లు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే హోంమంత్రి మహ్మూద్ అలీకూడా పరిశీలించారు. సామన్య ప్రజలను ఇందుకు అనుమతించడం లేదు. ప్రారంభోత్సవం సందర్భంగా సచివాలయ పరిసరాల్లోని పార్కులు, వినోద కేంద్రాలను ఆదివారం మూసివేస్తున్నట్లు

మిగతా... 2లో

## అంబేడ్కర్ విగ్రహం..సచివాలయానికి పేరు

### సిఎం కెసిఆర్‌ను అభినందించిన బుద్ధిస్ట్ సొసైటీ

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజా మంటలు): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించిన సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును నామకరణం చేయడంతో పాటు 125 అడుగులు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు గానూ ది ప్రాక్టీసింగ్ బుద్దిస్ట్ సొసైటీ (బౌద్ధ ఉపాసక్ మహాసభ) వారు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అభినందనలు తెలిపారు. ఈ మేరకు లక్నో నుంచి సొసైటీ ప్రధాన కార్యదర్శి కేఆర్ రావత్ సీఎం కేసీఆర్‌కు ఒక లేఖను పంపించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి డా. బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ పేరు నామకరణం చేయడం, హుస్సేన్ సాగర్ తీరాన ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో గొప్ప విషయం. ఈ దిశగా మీరు వేసిన అడుగు అంబేద్కర్ భావజాలాన్ని విశ్వసించే వారికి శభువార్తగా సంతోషాన్ని కలిగిస్తున్నది. ఇంత గొప్ప కార్యాన్ని చేపట్టిన మీకు, బౌద్ధ ఉపాసక్ మహాసభ కోటి కోటి అభినందనలు తెలియజేస్తున్నది.

అనునిత్యం ఇటువంటి విశిష్టమైన కార్యక్రమాలు చేపట్టేలా, తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం మరింతగా కృషి కొనసాగించేలా, మీకు సదా ఆయురారోగ్యాలను సుఖసంతోషాలను శక్తిని ప్రసాదించాలని, ఆ బుద్ధ భగవానున్ని ప్రార్థిస్తున్నాము అంటూ, ది ప్రాక్టీసింగ్ బుద్దిస్ట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కేఆర్ రావత్ తమ లేఖలో పేర్కొన్నారు.




# తొలి ప్రాధాన్యం వ్యవసాయ రంగానికి..

- పెట్టుబడులకు అనుకూలంగా తెలంగాణ
- ఐదు విప్లవాలతో పురోగమించిన రాష్ట్రం
- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు పెద్దఎత్తున ప్రోత్సాహం
- ఫుడ్ కాంక్లేవ్ 2023 ప్రారంభోత్సవ కార్యక్రమంలో కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజా మంటలు): పెట్టుబడులకు తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయని మంత్రి కేటీఆర్ అన్నారు. గత తొమ్మి దేండ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గత ఐదేండ్లుగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నదని వెల్లడించారు. దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు ఈ రంగంలో పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయని చెప్పారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో జరుగు తున్న ఫుడ్ కాంక్లేవ్ 2023 ప్రారంభోత్సవ కార్య క్రమంలో మంత్రులు నిరంజన్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఇవాళ ఐదు రెవల్యూషన్స్ తీసుకొచ్చిందన్నారు. తెలంగాణ సీడ్ బాల్ ఆఫ్ ఇండియాగా ఎదుగు తున్నదని చెప్పారు. మత్స్య సంపదలో దేశంలోనే నెంబర్‌వన్‌గా ఉన్నామని, తెలిపారు.




పౌల్టీ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ రాష్ట్రం ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. హార్టికల్చర్, డైరీ రంగాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, హార్టికల్చర్ విశ్వ విద్యాలయం, వెటర్నరీ వర్సిటీ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది. తాము తీసుకొచ్చిన ఇండస్ట్రియల్ పాలసీ టీఎస్ ఐపాస్ పనితీరు చాలా బాగుందని, రాష్ట్రంలో ఎవరైనా పెట్టుబడులు పెట్టాలంటే నేరుగా ఎవరిని కలవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేస్తే 15

మిగతా... 2లో

## బిజెపిని వీడేది లేదు..

- గోషామహల్‌లో కూడా గెలిచేది నేనే
- టిడిపిలో చేరే ఆలోచన లేనే లేదు
- స్పష్టం చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజా మంటలు): బిజెపిని వీడేది లేదని..తన సస్పెన్షన్‌పై బిజెపి నిర్ణయం తీసుకుంటుం దన్న నమ్మకం ఉందని



గోషామహల్ ఎమ్మెల్యే, బీజేపీ నేత రాజాసింగ్ స్పష్టం చేశారు. తిరిగి గోషామహల్ నుంచే తాను పోటీచేస్తానని కూడా అన్నారు. తాను తెలుగుదేశం పార్టీలో చేరతానంటూ వస్తున్న వార్తలపై గోషామహల్ ఎమ్మెల్యే, బీజేపీ నేత రాజాసింగ్ స్పందించారు. పార్టీ మారడంపై క్లారిటీ ఇచ్చారు. తాను పార్టీ మారడం లేదని, టీడీపీలో చేరడం లేదని స్పష్టం చేశారు. బీజేపీని వీడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు వీడియో విడుదల చేసిన ఆయన.. తనపై పార్టీ విధించిన సస్పెన్షన్ ఎత్తివేసే వరకు ఎదురు చూస్తానని తెలిపారు. ఒకవేళ బీజేపీ తనపై సస్పెన్షన్ ఎత్తివేయకుంటే.. రాజకీయాలకు దూరంగా ఉంటాను తప్ప వేరే పార్టీలో చేరబోనని స్పష్టం చేశారు. శనివారం ఆయన హైదరాబాద్‌లో మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం కృషి చేస్తానని అన్నారు. అదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబుపై ప్రశంసలు కురిపించారు. రాజకీయంగా తనకు చంద్రబాబే లైఫ్ ఇచ్చారన్న రాజాసింగ్..

మిగతా... 2లో



## ఔటర్ రింగ్‌రోడ్డులో 1000 కోట్ల కుంభకోణం

- 30 ఏండ్ల లీజుకు కట్టబెట్టిన కెసిఆర్ ప్రభుత్వం
- 30వేల కోట్ల ఆదాయాన్ని 7380కే అప్పగింత
- టెండర్ల వెనక సోమేశ్, అర్వింద్‌ల హస్తం
- దీనిపై నోరు మెదపని కిషన్ రెడ్డి, బండి సంజయ్
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విచారణ చేయిస్తాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ రేవంత్ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజా మంటలు): ఔటర్ రింగ్ రోడ్డును ప్రైవేట్ వ్యక్తులకు లీజు వెనుక భారీ అవినీతి జరిగిందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఔటర్ రింగు రోడ్డును 30 ఏళ్ల పాటు లీజుకిస్తే దాదాపు 30 వేల కోట్ల ఆదాయం వస్తదన్నారు. అయితే ముంబైకి చెందిన ఐఆర్ బీ లిమిటెడ్ అనే సంస్థకు కేవలం రూ.7380 కోట్లకే కేసీఆర్ తాకట్టు పెట్టారని ఆరోపించారు. నాలుగైదు నెలల్లో దిగిపోయే కేసీఆర్‌కు ఔటర్ రింగ్ రోడ్డును

మిగతా... 2లో

## అవకతవకలకు విసిదే బాధ్యత

- తేల్చిన తెలంగాణ వర్సిటీ పాలకమండలి
- పాలకమండలి తీరుపై హైకోర్టును ఆశ్రయించిన విసి

నిజామాబాద్,ఏప్రిల్29(ప్రజా మంటలు): తెలంగాణ యూనివర్సిటీలో 2021 నుండి జరిగిన అవకతవకలు, అక్రమాలకు వీసీ రవిందర్ గుప్తను పాలకమండలి బాధ్యునిగా నిర్ధారించింది. తెలంగాణ ఎక్జ్యుటివ్ కమిటీ వీసీని ప్రాసిక్యూట్ చేయాలని, ఏసీబీకి కేసును అప్పగించాలని నిర్ణయింది. దీన్ని వ్యతిరేకిస్తూ విసి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు తాత్కాలిక స్టే ఇచ్చింది. ఈ నేపథ్యంలో వీసీ మీడియా సమావేశం ఏర్పాటు

మిగతా... 2లో






## హైదరాబాద్‌లో మరోమారు కుండపోత

- అకాల వర్షంతో పొంగిపొర్లిన నాలాలు
- ఆరెంజ్ అలర్ట్ జారీచేసిన వాతావరణ శాఖ

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజా మంటలు): అకాల వర్షాలు హైదరాబాద్‌ని అతలాకుతలం చేస్తున్నాయి. తాజాగా శనివారం ఉదయం కురిసిన వాన.. నగరంలో భీబత్సం సృష్టించింది. సుమారు గంటపాటు కురిసిన వానకి నగరం తడిసి ముద్దయింది. రోడ్లపై నిలిచిపోయిన వాన నీటితో జనజీవనం స్తంభించిపోయింది. నగరవ్యాప్తంగా వర్షం కురిసింది. పలుచోట్ల నాలాలు పొంగి ప్రవహించాయి. సికింద్రాబాద్ కళాసిగూడలో మౌనిక అనే బాలిక

మిగతా... 2లో

## ప్రజానాడి




## హైదరాబాద్‌లో మరో ఘోరం

- జిహెచ్ఎంసి నిర్లక్ష్యానికి మరో బాలిక మృత్యువాత
- నాలాలో పడి మౌనిక అనే చిన్నారి మృతి
- నిర్లక్ష్యంపై చర్యలు తీసుకుంటామన్న మేయర్
- జీహెచ్ఎంసి నిర్లక్ష్యంపై మండిపడ్డ కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజామంటలు): హైదరాబాద్‌ల మారో దారుణం జరిగింది. జిహెచ్ఎంసి పాఠాలు నేర్చుకోవడం లేదు. నాలాల మూతలను చూసు కోవడం లేదు. చిన్నారులు మృత్యువాత పడుతున్న మేల్ఓవడం లేదని మరో ఘటన రుజువు చేసింది. గతంలో జరిగిన ఘటనల తరహాలోనే ..సికింద్రాబాద్ కళాసిగూడలో విషాదం చోటు చేసుకుంది. జీఎచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యానికి ఓ చిన్నారి బలైపోయింది. మ్యాన్‌హోల్ మూత తెరిచి ఉండడంతో ఆ చిన్నారి డ్రైనేజీలో పడిపోయింది. నాలుగో తరగతి చదువుతున్న మౌనిక అనే అమ్మాయి



ఉదయం పాల ప్యాకేట్ కోసం ఇంటి నుంచి బయటకు వచ్చింది. మ్యాన్‌హోల్ మూత తెరిచి ఉండడంతో ఆ చిన్నారి డ్రైనేజీలో పడిపోయింది. రోడ్డుపై వెళ్తుండగా తెరిచి ఉన్న మ్యాన్ హోల్‌ను గమనించకపోవడంతో అందులోనే పడిపోయింది. పాలప్యాకెట్ కోసం అన్నతో కలిసి బయటకు వచ్చిన మౌనిక నీటిలో కొట్టుకు

మిగతా... 2లో




## బైజూజ్ ఫెమా ఉల్లంఘనలు

### నిధుల దారి మళ్లింపుపై ఈడి దాడులు

బెంగళూరు,ఏప్రిల్29(ప్రజా మంటలు): ఫెమా ఉల్లంఘనలు గుర్తించిన బైజూస్ కంపెనీలో ఇడి దాడులు చేసింది.

మిగతా... 2లో

## కాంగ్రెస్‌లోని నిరుద్యోగుల ఆందోళన

- పదవుల కోసమే వారి పోరాటం
- వారికి అధికారం ఇస్తే కుక్కలు చింపిన విస్తరే
- తెలంగాణకు కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష
- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ,ఏప్రిల్29(ప్రజా మంటలు): కాంగ్రెస్‌లోని నిరు ద్యోగుల కోసం చేసిన ఆందోళనగా నల్లగొండ కాంగ్రెస్ నిరుద్యోగ గర్జన ఉందని కాంగ్రెస్ పార్టీపై శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీలో పదవులు లేని నిరుద్యోగులు నల్లగొడలో ర్యాలీ నిర్వహించి నానా హంగామా చేశారని విమర్శించారు. అధికారం కోసమే కాంగ్రెస్ వాళ్లు దురాలోచన చేస్తున్నారని



ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీకి అధికారం ఇస్తే తెలంగాణ అధోగతి పాల వుతుందన్నారు. తెలంగాణకు సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని చెప్పారు. నల్లగొండలోని తన నివాసంలో గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పెద్దసంఖ్యలో భర్తీచేస్తున్న ఉద్యోగాలు కాంగ్రెస్ వాళ్లకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఆ పార్టీ నాయకులు సిగ్గులేకుండా ఆరోపణలు

మిగతా... 2లో

# బాలిక మౌనిక కుటుంబానికి తలసాని పరామర్శ

## 5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన మంత్రి

## నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజా మంటలు): చిన్నారి బాలిక మౌనిక మృతి బాధాకరమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాలిక కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ సమయంలో రాజకీయాలు చేయడం రికాదన్నారు. శనివారం రాంగోపాల్‌పేట లోని కళాసిగూడా నాలాలో పడి మౌనిక అనే బాలిక మృతి చెందగా మంత్రి సంఘటనా స్థలానికి వెళ్లి అధికారులను ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలిక ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ



ఘటన తనను ఎంతో కలచి వేసిందని అన్నారు. బాలిక కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున బాలిక కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు చెప్పారు. ఘటనపై విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. చిన్నారి బాలిక మరణంతో ఆ కుటుంబం తీవ్ర దుఃఖంలో ఉంటే రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు చేయడం దుర్మార్గమని ఆరోపించారు. కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి నగరానికి ఒక్క రూపాయి తీసుకురాలేదని పేర్కొన్నారు. చేతనైతే బాధిత కుటుంబానికి ఏదైనా సాయం చేయాలని సూచించారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేదని పేర్కొనడం బాధ్యతారాహిత్యం అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మున్సిపల్ శాఖ మంత్రి ఎస్ఎన్‌డీపీ కార్యక్రమం క్రింద నగరంలో పలు నాలాల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో పికెట్, బేగంపేట, కళాసి గూడా, మినిస్టర్ రోడ్డులోని నాలాల అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల ఫలితంగా నగరంలో వర్షపు నీటితో ఏర్పడే ఇబ్బందులు తొలగిపోయాయని అన్నారు. మంత్రి వెంట డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, మల్లిఖార్జున్ గౌడ్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బైజూజ్ ఫెమా ఉల్లంఘనలు


మొదటిపేజీ తరువాయి..

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శనివారం బెంగళూరులోని రవీంద్రన్ బైజు అతని కంపెనీ 'థింక్ , లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్'కి చెందిన మూడు ప్రదేశాల్లో ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా) చట్టంలో నమోదైన కేసులో భాగంగా సోదాలు జరిపినట్లు ఈడీ వెల్లడించింది. బైజూస్ పేరుతో ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ పోర్టల్‌ను నడుపుతోంది. ఈ తనిఖీల్లో సోదాల్లో వివిధ నేరాలకు సంబంధించిన డాక్యుమెంట్లు, డిజిటల్ డేటా స్వాధీనం చేసుకున్నారు. 2011,2023 మధ్య కాలంలో కంపెనీ 28 వేల కోట్ల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెట్టినట్లు ఈడీ అధికారులు తెలిపారు. అదే కాలంలో కంపెనీ 9754 కోట్ల రూపాయలు ఓవర్సీస్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో పలు విదేశీ సంస్థలకు బదిలీ చేసినట్లు తెలిపింది. కంపెనీ మార్కెటింగ్ ఖర్చుల పేరుతో దాదాపు రూ. 944 కోట్లను విదేశాలకు అక్రమంగా పంపినట్టు ఈడీ తెలిపింది. అయితే ఇందులో అవకతవకలు జరిగాయని, ఫెమా చట్టాన్ని ఉల్లంఘించి ఈ నిధులను స్వీకరించినట్లు ప్రైవేటు వ్యక్తుల నుంచి ఫిర్యాదులు అందాయని ఈడీ వెల్లడించింది. దీనిపై పలుమార్లు రవీంద్రన్‌కు సమన్లు జారీ చేసిప్పటికీ ఆయన విచారణకు హాజరుకాలేదని పేర్కొంది. దీంతో ఆయన ఇల్లు, రెండు ఆఫీసుల్లో సోదాలు జరిపినట్లు తెలిపింది. 2020-21ఆర్థిక సంవత్సరం నుంచి ఈ కంపెనీ ఆర్థిక లావాదేవీలను వెల్లడించలేదు. ఖాతాలను ఆడిటింగ్ చేయించలేదని ఈడీ తన ప్రకటనలో పేర్కొంది.

# తొలి ప్రాధాన్యం వ్యవసాయ రంగానికి..

మొదటిపేజీ తరువాయి..

రోజుల్లోనే కంపెనీ ఏర్పాటుకు అనుమతులు వస్తాయని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగం యూనిట్లు ఏర్పాటు చేస్తే అందుకు కావాల్సిన ముడిపదార్థాలను గ్రామీణ ప్రాంతాల నుంచి అందించేందుకు అధికారులు సహకారం అందిస్తారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు అద్భుతంగా పనిచేస్తున్నాయని మంత్రి కేటీఆర్ కితాబిచ్చారు. దళితబంధు



పథకం కింద ఇస్తున్న రూ.10 లక్షలతో నలుగురు కలిసి 40 లక్షలతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. చిన్న మధ్యతరగతి పారిశ్రామికవేత్తలను ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణలో ఉత్తర, దక్షిణ భారతదేశానికి చెందిన ప్రజలు పనిచేస్తున్నారని తెలిపారు. దేశంలో అత్యధికం గా వరి పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, పత్తి పండిస్తున్న రాష్ట్రం కూడా తమదేనని పేర్కొన్నారు. టెక్స్‌టైల్ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి కావలసిన ముడి పదార్థాలు రాష్ట్రం నుంచి లభిస్తాయన్నారు. విజయ డైరీ కూడా లాభాల బాటలో కొనసాగుతు న్నదని మంత్రి కేటీఆర్ తెలిపారు. వ్యవసాయ రంగంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తున్న దని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి తొలి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. సాగుకు 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగణ అని చెప్పారు. పెద్దఎత్తున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ుష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయం, డెయిరీ రంగం అద్భుతంగా అభివృద్ధి చెందుతున్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. విజయ డెయిరీ ద్వారా అనేక ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకొచ్చామని చెప్పారు. పౌల్ట్రీరంగాన్ని కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని తెలిపారు.

# కాంగ్రెస్‌లోని నిరుద్యోగుల ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నారని విమర్శించారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. 2018లో తన స్నేహితుడు కంచర్ల భూపాల్ రెడ్డి చేతిలో కోమటిరెడ్డి చిత్తుగా ఓడిపోయాడని.. అయినా బుద్ధి మారలేదన్నారు. ఆయన తమ్ముడు రాజగోపాల్?ని, అన్న మోహన్ రెడ్డిలను కూడా బీఆర్ఎస్ పార్టీ నాయకులు తుక్కుగా ఓడించారని గుర్తుచేశారు. స్థిరత్వం లేని కోమటిరెడ్డిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, ఆయనకు పిచ్చి ముదిరిందన్నారు. ఉదయం బీఆర్ఎస్ పార్టీలోకి వస్తానని మధ్యాహ్నం కాంగ్రెస్, సాయంత్రం బీజేపీ అమిత్ షాతో మాట్లాడుతున్నారని ఎద్దేశా చేశారు. ఐదెకరాల భూమి ఉందన్న కోమటిరెడ్డికి హైదరాబాద్‌లో విల్లాలు, ఇతర ఆస్తులు ఎక్కడివని నిలదీశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని చెప్పారు. రెండు మెడికల్ కాలేజీలు, పవర్ ప్లాంట్, యాదాద్రి ఆలయం, ఐటీ హబ్, ప్రాజెక్టులు ఇలా ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి ముఖద్వారంగా నిలిచిందని తెలిపారు. సీఎం కేసీఆర్ తీసుకున్న చర్యలతో ఎస్సారెస్పీ కాలువల్లో గోదావరి జలాలు పారుతున్నాయని వెల్లడించారు. పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొంటున్నదని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో రెండు పంటలకు నీళ్లిచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.65 వేల కోట్ల రైతు బంధు, అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు ఇస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి, తనపై నిరాధార ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బురద జల్లడం వారికి అలవాటయింద న్నారు. గతంలో చేసిన బ్లాక్ మెయిల్ విధానాలు అనుసరించే వారికి అధికారం ఇస్తే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరే అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అలాంటి వారికి సరైన గుణపాఠం చెప్పాలని గుత్తాసుఖేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# హైదరాబాద్‌లో మరో ఘోరం

మొదటిపేజీ తరువాయి..

పోయింది. శనివారం తెల్లవారుజాము నుంచి హైదరాబాద్‌లో భారీ వర్షం కురుస్తోంది. సికింద్రాబాద్ లో వర్షం దంచికొట్టింది. దీంతో రోడ్లు నదులను తలపించాయి. మ్యాన్ హోళ్లు పొంగిపొర్లాయి. కొద్దిసేపు వర్షం ఆగడంతో..అప్పుడే లేచిన మౌనిక (6) తన అన్నతో కలిసి పాలపాకెట్ కోసం బయటకు వచ్చింది. ఈ సమయంలో రోడ్డుపై వర్షపు నీరు పారుతోంది. ఈ నీరంతా అక్కడే తెరిచిఉన్న నాలాలోకి ప్రవహిస్తోంది. అయితే నాలా తెరిచి ఉందని మౌనిక..ఆమె అన్న గమనించలేదు. ఓ గోడను పట్టుకుంటూ అన్న చెల్లెలు షాపు దగ్గరకు వచ్చేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో మౌనిక అన్న కాలు జారి మ్యాన్ హోల్ దగ్గర పడ్డాడు. అన్న పడిపోవడంతో అతన్ని కాపాడటానికి మౌనిక ప్రయత్నించి నాలాలో పడిపోయింది. వర్షపు నీరు వేగంగా ప్రవహిస్తుండటంతో ఆ ధాటికి మౌనిక కొట్టుకుపోయింది. మౌనిక పడిన నాలా దగ్గర గత నాలుగు రోజులుగా పనులు జరుగుతున్నాయి. అందుకే నాలాను తెరిచారు. కానీ అక్కడ హెచ్చరిక బోర్డులు పెట్టడం మరిచారు. ఇదే మౌనిక పాలిట శాపమైంది.

నాలా తెరిచారని గమనించలేకపోయింది మౌనిక. అన్నను కాపాడబోయి తనుచనిపోయింది. జీహెచ్ఎంసీ సిబ్బంది నిర్లక్ష్యంతోనే మౌనిక మృతి చెందిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పార్క్ లైన్ వద్ద పాప మృత దేహాన్ని డీఆర్ఎఫ్ సిబ్బంది గుర్తించారు. మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించారు. చిన్నారి మౌనిక మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై జీహెచ్ఎంసీ మేయర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ తర్వాత బాలిక కుటుంబాన్ని గద్వాల్ విజయలక్ష్మి పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అక్కడ పరిస్థితులను క్షేత్రస్థాయిలో అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీహెచ్ఎంసీ సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని గద్వాల విజయలక్ష్మి తెలిపారు.

మ్యాన్‌హోల్స్ మూసేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఎందుకు ఏర్పాటు చేయలేదంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలా పనులు జరుగుతున్న సందర్భంలో అధికారులు ఇచ్చే ఆదేశాలను ఎవరు అతిక్రమించవద్దని కోరారు. హెచ్చరిక బోర్డులు తొలగిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ వైపు నుంచి చిన్నారి కుటుంబానికి అండగా ఉంటామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి భరోసా ఇచ్చారు.

ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో కాషన్ బోర్డులు ఎందుకు ఏర్పాటు చేయలేదంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పూర్తి వివరాల కోసం చూస్తున్నామని.. వివరాలు వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. పనులు జరుగుతున్న సందర్భంలో అధికారులు ఇచ్చే ఆదేశాలను ఎవరు అతిక్రమించ వద్దని అన్నారు.

జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన భారీ కేడింగ్ తొలగిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాప కుటుంబాన్ని జీహెచ్ఎంసీ వైపు నుంచి ఆదుకుంటామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హామీ ఇచ్చారు.ఇదిలావుంటే నాలాలో పడి మౌనిక అనే బాలిక పడి మృతి చెందడం బాధాకరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు స్పందించారు. కాంట్రాక్టర్లకు జీహెచ్ఎంసీ బకాయిలు చెల్లించకపోవడంతో నాలాల నిర్వహణ సరిగా లేకనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. భారీ వర్షం వస్తుందని వాతావరణ శాఖ హెచ్చరించినా.. జీహెచ్ఎంసీ సిబ్బంది అలర్ట్‌గా లేరని మండిపడ్డారు.

నాలాల నిర్వహణలో జీహెచ్ఎంసీ సిబ్బంది లోపం కారణంగానే ఈ ఘటన జరిగిందన్నారు. మౌనిక కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ ఆదుకోవాలని కోరారు. అంతకుముందు మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బీహార్ వాజ్ పేయి ఫౌండేషన్ ద్వారా మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్లో శిక్షణ పొందిన మహిళలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఆ తర్వాత సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో భారత్ గౌరవ్ యాత్ర ట్రైన్‌ను ప్రారంభించారు.

# ఔటర్ రింగ్‌రోడ్డులో 1000 కోట్ల కుంభకోణం

మొదటిపేజీ తరువాయి..

అమ్మాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజులో దాదాపు 1000 కోట్లకుపైగా చేతులు మారినట్లు సమాచారం ఉందన్నారు. ఇది దేశంలోనే పెద్ద స్కాం అని.. దీని వెనకాల మాజీ సీఎస్ సోమేష్ కుమార్, హెచ్ఎండీఏ కమిషనర్ అర్వింద్ కుమార్ ఉన్నారని ఆరోపించారు. కేటీఆర్‌తో కలిసి ఈ దోపిడికి పాల్పడ్డా రన్నారు. సోమేశ్ కుమార్,అర్వింద్ కుమార్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ ఇద్దరు అధికారులు తీసుకున్న నిర్ణయాలను.. లావాదేవీలపై అధికారంలోకి రాగానే కాంగ్రెస్ సమీక్షిస్తుందని అన్నారు. ప్రజల ఆస్తిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడితే బీజేపీ ఎందుకు స్పందించడం లేదన్నారు రేవంత్. ఔటర్ రింగ్ రోడ్డును కాపాడే



బాధ్యత బీజేపీపైన లేదా అని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించిన స్కాంపై తాము అధికారంలోకి రాగానే విచారణ జరుపుతామన్నారు. దోపిడి కోసమే కేసీఆర్ ఔటర్ రింగ్ రోడ్డును ఐఆర్అండ్ బీ సంస్థకు కేసీఆర్ కట్టబెట్టిండని ఆరోపించారు. నాలుగైదు నెలల్లో గదదె దిగే కేసీఆర్ కు ఔటర్ రింగ్ రోడ్డును లీజుకు ఇవ్వాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డును లీజుకివ్వడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని.. ఈ ఒప్పందా లన్నింటిని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమీక్షిస్తుందన్నారు. ఈ టెండర్ల వెనుక జరిగిన అవకతవకలపై అన్ని దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. సంస్థ యాజమానులు కూడా నూటికి నూరు శాతం జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. టోల్‌ను ఈగల్ ఇన్‌ఫ్రాకు కట్టబెట్టారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓఆర్ఆర్‌ను ఆదాయవనరుగా కేటీఆర్ మిత్రబృందం ఉపయోగించుకుందని ఆరోపించారు. ఈ ఆదాయాన్ని శాశ్వతం చేసుకోవాలని కేటీఆర్ కుటుంబం ఆలోచనగా ఉందని ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్‌ను మంత్రి కేటీఆర్ ప్రైవేట్‌కు తాకట్టు పెట్టారని, తమ కుటుంబానికి లాభం ఉండదని 30 ఏళ్ల పాటు.. ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టాలని నిర్ణయం తీసుకున్నారని అన్నారు. పెట్టుబడులు అంటే నూతన ఇన్‌ఫ్రాస్టక్చర్ ఏర్పాటు చేయాలని.. ఉన్నవాటిని తాకట్టు పెట్టడం కాదని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 2004లో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక రాష్ట్రంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించారని, హైదరాబాద్ మహా నగరానికి మణిహారంగా ఔటర్ రింగ్ రోడ్‌ను నిర్మించిందని రేవంత్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాల తో ఔటర్ రింగ్ రోడ్డును కాంగ్రెస్ నిర్మించిందన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నారంటే... విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డే ప్రామాణికమని అన్నారు. వేల కోట్ల ఆదాయం వచ్చే రింగ్ రోడ్‌ను ప్రయివేటుకు అమ్మేశారని, పెట్టుబడులు అంటే నూతన ఇన్ఫా స్టక్చర్ ఏర్పాటు చేయాలి కానీ ఉన్నవాటిని తాకట్టు పెట్టడం కాదని రేవంత్ వ్యాఖ్యానించారు. కనీసం రూ. 30 వేల కోట్లు ఆదాయం వచ్చే ఔటర్‌ను రూ. 7,380 కొట్లకే ముంబై కంపెనీకి తాకట్టు పెట్టారని రేవంత్ విమర్శించారు. దీని వెనక సోమేశ్ కుమార్ వ్యవహారం నడపగా.. అరవింద్ కుమార్ సంతకం పెట్టారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొట్టమొదట వీటిపై విచారిస్తామన్నారు. దీనిపై బీజేపీ ఎందుకు మౌనంగా ఉందని ఆయన ప్రశ్నించారు. ప్రజల ఆస్తులు కేసీఆర్ అమ్ముతుంటే బండి సంజయ్, కిషన్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. ప్రజలు ఔటర్ రింగ్ రోడ్‌ను వినియోగించే పరిస్థితులు లేవని, టెండర్ విధానాలపై విచారణ సంస్థలన్నింటికి పిర్యాదు చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# బిజెపిని వీడేది లేదు..

మొదటిపేజీ తరువాయి..

ఆయనపై అపారమైన గౌరవం ఉందన్నారు. అయితే, గౌరవం వేరు, రాజకీయాలు వేరు అని పేర్కొన్నారు. తాను బీజేపీకి మాత్రమే సూట్ అవుతానని మరోసారి ఉద్ఘాటించారు. ఇకపోతే రాజాసింగ్ పొలిటికల్ కెరీర్ తెలుగుదేశం పార్టీలోనే ప్రారంభమైంది. 2009లో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టీడీపీ తరఫున పోటీ చేసి కార్పొరేటర్‌గా గెలిచారు రాజాసింగ్. ఆ తరువాత బీజేపీలో చేరి 2014 అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. 2018లోనూ అదే స్థానం నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా రాజాసింగ్ గెలిచారు. ఆంధ్రప్రదేశ్ లో ఈసారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ఎమ్మెల్యే రాజా సింగ్ అన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందిందంటే చంద్రబాబు వల్లేనని అన్నారు. ఇక్కడ కేసీఆర్ చేసేదేమీలేదన్నారు. అలాగే కాంగ్రెస్ కూడా ఏమీ చేయలేదని విమర్శించారు. చంద్రబాబు అంటే తనకు చాలా గౌరవమని, తనకు రాజకీయ జీవితం ఇచ్చింది బాబేనని రాజాసింగ్ పేర్కొన్నారు. అయితే తానొక హిందూవాదినని, ధర్మం కోసం పనిచేస్తానని అన్నారు. తన మనస్థత్వానికి టీడీపీ కూడా మ్యాచ్ కాదని, తనకు మ్యాచ్ అయ్యే పార్టీ ఒక్క బీజేపీయేనని, తనకు టీడీపీలో చేరే ఆలోచన లేదని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ ఒకవేళ టిక్కెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా అయినా రాజాసింగ్‌ను గెలిపిస్తామని గోషామహల్ ప్రజలు అంటున్నారని.. ఎందుకంటే 24 గంటలు ప్రజల మధ్యనే ఉంటానని, ధర్మ రక్షణ, గోరక్షణ అన్నింటిలో తాను ముందుంటానని... అందుకే గోషామహల్ ప్రజలు తనను గౌరవిస్తారని రాజాసింగ్ స్పష్టం చేశారు. అయితే తన ఆలోచన ఏంటంటే.. బీజేపీ తనకు టిక్కెట్ ఇస్తేనే రాజకీయం గురించి ఆలోచిస్తానని, బండి సంజయ్ కోసం పనిచేస్తానని.. ఏది ఏమైనా అధిష్టానం నిర్ణయానికే వదిలేస్తున్నానని రాజాసింగ్ స్పష్టం చేశారు.

# అవకతవకలకు విసిదే బాధ్యత

మొదటిపేజీ తరువాయి..

చేసి పలు విషయాలు వెల్లడించారు. నవీన్ మిట్టల్ పై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని వీసీ రవీందర్ అన్నారు. సీఎం, సీఎస్, గవర్నర్ లకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఆదివారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమయం ఇచ్చారని.. మంత్రి కలిసి మాట్లాడుతామన్నారు. కోర్టు ఉత్తర్వులు ప్రకారం రిజిస్ట్రార్ యాదగిరి నియామకం చెల్లదని.. సీటులో కూర్చుంటే యాదగిరిపై ఫిర్యాదు చేస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఈసీ సమావేశం జరిగిందన్న వీసీ రవీందర్.. చైర్మన్ లేకుండా సమావేశం నిర్వహించారని ఆరోపించారు. త్వరలోనే తెలంగాణ యూనివర్సిటీకి రిజిస్ట్రార్ ను నియమిస్తామన్నారు. గతంలో ఈసీ మీటింగ్ పెట్టాలని చాలా సార్లు కోరినా పట్టించుకోలేదని వ్యాఖ్యానించారు వీసీ. నోట్ ఫైల్ లేకుండా ఖర్చులు పెట్టలేదని..రూ.20 కోట్లు డబ్బులు రావాల్సి ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు పట్టించుకోవడం లేదని వెల్లడించారు. ఇప్పటి నుంచి ఈసీ వర్సెస్ వీసీగా ఉంటుందన్నారు.

## హైదరాబాద్‌లో మరోమారు

# కుండపోత

మొదటిపేజీ తరువాయి..

నాలాలో కొట్టుకుపోయింది. తెల్లవారుజాము నుంచి నగరంలో ఉరుములు, మెరుపులతో కుండపోత వర్షం కురిసింది. ఈదురుగాలులతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉదయం నుంచి నగరంలో భారీ వర్షం కురిసింది. వర్షంతో పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోయింది. రోడ్లపై వరద నీటి చేరడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, హిమాయత్‌నగర్, నారాయణగూడ, చిక్కడపల్లి, ఏఎస్‌రావు నగర్, కుషాయిగూడ, నాగారం, కీసర, ఈసీఐఎల్ క్రాస్ రోడ్స్, చర్లపల్లి, నాంపల్లి, లక్డీకాపూల్, మాసబ్‌ట్యాంక్, మెహదీపట్నం, టోలిచౌకి, మణికొండలో భారీ వర్షం కురిసింది. హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ దగ్గర మోకాళ్ల లోతులో నీళ్లు చేరాయి. పలు కాలనీల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రైల్ నిలయం రైల్వే అండర్ పాస్‌లో వర్షపు నీరు నిలిచింది. గత 28 రోజుల్లో కేవలం హైదరాబాద్ జిల్లాలోనే 49. 1మి.మీ వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. ఇక దశాబ్ద కాలంగా ఏప్రిల్ మాసంలో కురిసిన వర్షాలను పరిశీలించగా.. ఇది మూడవ అత్యంత వర్షపాతంగా నమోదైందని వాతావరణ అధికారులు వెల్లడించారు.

సాధారణంగా ఏప్రిల్ నెలలో వర్షపాతం సగటున 15.5 మి.మీ గా ఉంటుంది. కానీ ఈ సంవత్సరం మూడు రేట్లు ఎక్కువగా నమోదైందన్నారు. రాష్ట్రంలో కూడా గత రెండు దశాబ్దాలల్లో ఏప్రిల్ నెలలో కురిసిన వర్షాపాతంలో ఇదే రెండవ అత్యధిక వర్షపాతంగా నమోదైనట్టు తెలుస్తోంది. ఇక ఈ అకాల వర్షాలకు కారకాల కలయికే కారణమని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా, ఉపరితలం వేడెక్కడం వల్ల ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు చేరుకున్నప్పుడు, గాలిలో తేమ శాతం పెరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల మేఘాలు ఏర్పడి ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయి. అయితే, ఈ వారంలో, విదర్భపై ఏర్పడిన అల్పపీడనం, ఆగ్నేయ దిశ నుండి తెలంగాణకు తేమగా ఉండే గాలిని లాగుతోంది. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా మరింత వేగంగా మేఘాలు ఏర్పడి వర్షాలు కురుస్తున్నాయని వారు వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. పలుచోట్ల పిడుగులు, వడగళ్లతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. మేడ్చల్, ఉమ్మడి నల్లగొండ జిల్లా, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. 40-50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని... ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. మరోవైపు హైదరాబాద్‌లో కుండపోత వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# నేడే సచివాలయ ప్రారంభోత్సవం

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ హెచ్ఎండిఏ ప్రకటించింది. సీఎం కేసీఆర్ ఆదివారం మధ్యాహ్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ సందర్భంగా సచివాలయం పరిసరాల్లో రద్దీని దృష్టిలో పెట్టుకొని సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా



ఆదివారం నాడు లుంబిని పార్క్, ఎన్టీఆర్ గార్డెన్, ఎన్టీఆర్ ఘాట్, లేజర్ షోలను మూసి వేస్తున్నట్లు హెచ్ఎండిఏ ప్రకటించింది. సచివాలయాన్ని ఈనెల 30న ప్రారంభించడమే కాకుండా... అదేరోజు నుంచే కార్యకలాపాలు ప్రారంభం కావాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. సచివాలయ భవనంలోని ముఖ్యమంత్రి చాంబర్, సంబంధిత కార్యాలయం, పేషీని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. సందర్శకుల కోసం ప్రత్యేక హంగులతో కూడిన చాంబర్‌ను కూడా సిద్ధం చేశారు. మంత్రుల చాంబర్, దాని పక్కనే సంబంధిత శాఖ కార్యదర్శులు, ఇతర సిబ్బందికి చెందిన చాంబర్లను ఒకేచోట ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఒక శాఖకు సంబంధించిన వ్యవహారాలన్నీ.. ఒకే చోట ఉంటే.. ఫైళ్ల క్లియరెన్స్, అధికారులతో తరచూ సమావేశం కావడం, శాఖకు చెందిన వ్యవహారాలను క్షణాల్లో చక్కదిద్దే అవకాశం ఉంటుందని సీఎం కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది.

ఆ దిశగానే మంత్రులు, వారికి సంబంధించిన కార్యదర్శులకు చాంబర్లు, గదులను కేటాయించారు. ప్రారంభోత్సవం సందర్భంగా





ఆదివారం నగరంలో నూతన సచివాలయం పరిసరాల్లో రేపు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉదయం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి. కాగా.. ఈ ఆంక్షలవల్ల ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలను దారిమళ్లించారు. పంజాగుట్ట, సోమాజిగూడ నుంచి వచ్చే వాహనాలు నెక్లెస్ రోడ్డు వైపు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. అలాగే చింతల్‌బస్తీ నుంచి వచ్చే వాహనాలు నెక్లెస్ రోడ్డు వైపు అనుమతి నిరాకరించారు. అలాగే ఇక్బాల్ మినార్ నుంచి వచ్చే వాహనాలకు తెలుగుతల్లి జంక్షన్ వైపు మళ్లించారు. అలాగే.. బీఆర్‌కే భవన్ నుంచి ఎన్టీఆర్ మార్గ్ వైపు వచ్చే వాహనాలకు అనుమతి ఇచ్చారు.




జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె కు మద్దతుగా గొల్లపెల్లి గ్రామ పంచాయతీ కారోబార్ల సంఘం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ల సంఘం మండల అధ్యక్షులు సాతాల్ల మహేష్, ఉపాధ్యక్షుడు సురేష్, ప్రచార కార్యదర్శులు మల్లేష్, లక్ష్మణ్, దామోదర్, గ్రామ పంచాయతీ సిబ్బ%శీ%ది పాల్గొన్నారు.

## దళిత బంధు లబ్ధిదారుల నుండి లంచం తీసుకున్న ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి

**జగిత్యాల ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా భారతీయ జనతాపార్టీ యస్సిమోర్చా ఆధ్వర్యంలో శనివారం, తాసిల్దార్ కార్యాలయంలో దళిత బంధు లబ్ధిదారుల నుండి లంచం తీసుకున్న ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తాసిల్దార్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి దళిత మోర్చా జిల్లా



అధ్యక్షులు మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్. మాట్లాడుతూ దళిత బంధు లబ్ధిదారుల వద్ద నుండి లంచం తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టా నా దగ్గర ఉందని వ్యాఖ్యానించారు. కాబట్టి ముఖ్యమంత్రి వద్ద ఉన్న ఆ అవినీతి ఎమ్మెల్యేల చిట్టా ప్రభుత్వం వారిచే విడుదల చేపించి, అలాగే అట్టి ఎమ్మెల్యేలను పదవి నుండి తొలగించి, వారిపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల్ అధ్యక్షులు బాపురపు గంగన్న, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సుద్దాల విజయ్, పట్టణ కార్యదర్శి హరి కిరణ్, బాపుర శేఖర్, వినీత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వివాహిత ఆత్మహత్య

### మాణిక్యపూర్‌లో ఘటన

**భీమదేవరపల్లి ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** ఆర్థిక పరిస్థితి బాగాలేదని ఓ మహిళ ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పుల్లి విమల (52) హుజురాబాదులో మిషన్ కుట్టుకుంటూ కుమారుడు, కూతురుతో కలిసి జీవనం కొనసాగిస్తున్నారు. హుజరాబాద్ నుండి రోజు మాణిక్యాపూర్ వచ్చి పొలం పనులు చేసుకుంటూ వెళుతుంది. అయితే భర్త కుటుంబాన్ని పట్టించు కోకపోవడం, పెళ్లీడుకొచ్చిన పిల్లలు, తమ ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది మనస్థాపానికి గురైంది. ఈ క్రమంలో గురువారం సాయంత్రం



స్వగ్రామంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుమారుడు రాజేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వంగర ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 10 వేలు నష్టపరిహారం చెల్లించాలి

**ఎల్కతుర్తి ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని అన్ని గ్రామాల రైతులకు బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అంచనగిరి వెంకట్ అకాల వర్షం కారణంగా చేతికి వచ్చిన పంట నష్టపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎకరానికి పదివేల రూపాయలు నష్టపరిహారాన్ని చెల్లించాలని అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం తడవకుండా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ తరపున టార్పాలీన్ కవర్లను అందించి రైతులను ఆదుకోవాలని రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం అని చెప్తున్నారు కెసిఆర్. సర్కార్ రైతులపై సవతి తల్లి



ప్రేమను చూపించడం సరైన పద్ధతి కాదని బీజేవైఎం ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి అంచనగిరి వెంకటరమణ డిమాండ్ చేశారు. వారం రోజుల్లోపు రైతులను ఆదుకోని పక్షంలో బీజేవైఎం మరియు బిజెపి పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతం

**భీమదేవరపల్లి ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ లో నిర్వహించిన జవహర్ నవోదయ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ అప్పని వెంకటేశ్వరరావు తెలిపారు. మొత్తం 97 మంది విద్యార్థులు గాను 87 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను ప్రత్యేక అధికారి బి. రమేష్ పరిశీలించారు. శనివారం నిర్వహించిన ప్రవేశపరీక్ష ప్రశాంతంగా జరిగిందనీ, ఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాలను ప్రత్యేక పర్యవేక్షకుల సమక్షంలో ఇన్విజిలేటర్లకు అందజేశామని తెలిపారు.

## ఇండ్ల స్థలాల ఇచ్చేదాకా ఈ పోరాటాన్ని ఆపేది లేదు

- ఆర్‌డిఓ కు వినతిపత్రం ఇచ్చిన పూలే-అంబేద్కర్ కాలనీ వాసులు

**కోరుట్ల ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** పట్టణంలోని సంగెం రోడ్డు జమ్మి గద్దె వద్ద గల 922, 923 సర్వే నెంబర్ 52 ఎకరాల భూమి ఎట్టి పరిస్థితుల్లో వదలబోమని వేలాది మంది ఇళ్లస్థలాల కోసం వచ్చిన పేదలు ఆర్డిఓ వినోద్ కుమారుకు స్పష్టం చేయడం జరిగింది. ఏప్రిల్ 29 కోరుట్ల పట్టణం లోని పూలే- అంబేద్కర్



నగరంలోని గుడివాసులు సిపిఎం జిల్లా కమిటి, పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌డిఓ కార్యాలము ముందు వేలాది మంది పూలే అంబేద్కర్ కాలనీవాసులు ధర్నా నిర్వహించారు. అనంతరం ధర్నా దగ్గర వచ్చిన ఆర్డీవో వినోద్ కుమార్ కు వినతి పత్రంఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లేల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ.... భారత దేశంలో ప్రతి పౌరుడికి ఇండ్ల స్థలాలు ఉండాలని న్యాయస్థానమే చెప్పడం జరిగింది అన్నారు. భారత రాజ్యాంగంలో ప్రతి మనిషికి జీవించే హక్కు ఉందని స్పష్టంగా పేర్కొన్న బడింది, నివసించడం, జీవించడానికి ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని న్యాయస్థానాలు తీర్పులు చెప్పినాయి, కేంద్ర ప్రభుత్వం 2022 ఏప్రిల్ 01 తర్వాత దేశంలో ఇల్లు లేని వారు ఉండకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కానీ కేంద్ర ప్రభుత్వం హామి తుంగలో తొక్కినారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఇందిరమ్మ ఇల్లు సరిపోతలేదని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హామీలు నెరవేర్చనందున ప్రభుత్వ భూమిలో వందలాదిమంది పేద ప్రజలు గుడిసెలు వేసుకోవడం న్యాయమైన చర్యని, రెవిన్యూ సిబ్బంది గుడిసెలను తొలగించడం దారుణమని సిపిఎంపార్టీ పేదలకు ఇళ్ల స్థలాలు సాధించేవరకు అండగా ఉంటదని హామీ ఇచ్చారు, సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ జి తిరుపతి నాయక్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో 80 మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి



ఇచ్చారు. కోరుట్ల పట్టణంలో వేలాది మంది ఇల్లు లేక ఇలా అద్దెలు చెల్లించలేక కుటుంబ భారం మోయలేక పూలే-అంబేద్కర్ నగర్ లో వేలాది మంది గుడిసెలు వేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబానికి 120 గజాల ఇంటి స్థలం సాధించేంతవరకు సిపిఎం అండగా ఉంటదని ఎలాంటి పోరాటాల కైనా వెనకడుగు వేయదని తిరుపతి నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఇళ్లస్థలాల పోరాట కమిటీ కన్వీనర్ గుమ్మడి రమేష్, సిఐటియు జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన, పోరాట కమిటీ సభ్యులు రిజీయా సుల్తానా, చిలుక ఉమా, పిట్టల హేమలత, జిల్లా మమత, రిహానా బేగం, తోట జ్యోతి, పాటల గోపి తదితరు నాయకత్వం వహించారు. అనంతరం మూడు కిలోమీటర్లు ఆర్డిఓ ఆఫీస్ నుండి సంగెం రోడ్డు పూలే అంబేద్కర్ నగర్ ఇండ్ల స్థలాల వరకు కాలినడక ప్రదర్శన చేశారు.

## తెలంగాణా ప్రజల ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడమే తె.జ.స. లక్ష్యం

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** తెలంగాణా రాష్ట్రం ఏర్పాడాలని స్వంత రాష్ట్రంలో ఆత్మాభిమానంతో మన ఉద్యోగాలు మనకు, మననిధులు మనకు మన నీళ్ళు మనకు అనే ఆకాంక్షలతో తెలంగాణా ప్రజలు అందరూ కుల మతాలకు అతీతంగా పోరాటం చేసి రాష్ట్రం సాధిస్తే కేవలం ఒక కుటుంబ పాలన నియంత పాలన సాగుతుంటే తెలంగా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడము కోసం ప్రొ. కోదండరాం సార్ నాయకత్వంలో నియంత పాలన, కుటుంబపాలనను అంతం చేసి అమరుల ఆశయ సాధన కోసం తెలంగాణా జనసమితి పార్టీ ఏర్పడి నేటికి నాలుగు సంవత్సరములు గడిచి, తెలంగాణా జనసమితి పార్టీ 5 వ ఆవిర్భావ దినోత్సవము జరుపుకుని పార్టీ జండా ఆవిష్కరించడం జరిగినది. శనివారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తెలంగాణా జనసమితి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏశాల గంగారెడ్డి జండా ఎగురవేశారు. ఈ కారక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ జన సమితి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మరియు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కంతి మోహన్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని సకల జనులు ఏకమై ఉద్యమించి ఎంతో మంది తమ ప్రాణాలు త్యాగం చేస్తే ఏర్పడిన రాష్ట్రం ఒక నియంత చేతిలోకి వెళ్లి అవినీతికి పరాకాష్టగా నీళ్లు, నిధులు నియామకాలు దోచుకొని కెసిఆర్ కుటుంబం అనుభవిస్తున్నారని ప్రజలందరికి ఉద్యమ ఆశయాలు నెరవేరి, నియమాకాలు నీళ్లు, నిధులు అందాలంటే కుటుంబపాలన అంతం చేయాలని, రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ అనే నియంతను పారద్రోలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్సి ఎలుక కమలాకర్, మెట్ పల్లి మండల కన్వీనర్ పసునూరి శ్రీనివాస్ అడ్వకేట్, ఇబ్రహీంపట్నం మండల కన్వీనర్ కంతి రమేష్, కోరుట్ల మండల కన్వీనర్ శనిగరపు అశోక్, యువజన సమితి కోరుట్ల నియోజకవర్గం అధ్యక్షుడు వన్నెల శశి, కార్యదర్శి సతీష్ నాయకులు తేలు ముత్తన్న, రెబ్బటి ముల్లయ్య యాధర్, కాట



దశరధీరెడ్డి, బషేటి గంగా రెడ్డి, కళల ప్రవీణ్, బాస సాయన్న, బాస శ్రీనివాస్, బద్దె రాజేందర్, గజ్జ రమేష్, గజ్జ శేఖర్, లాదె రాజారెడ్డి, పత్తి రెడ్డి శ్రీనివాస్ , కన్క చిన్నయ్య , బద్ది రాములు, మోషే సంజీవ్, కంతి శేఖర్, బర్రె మహిందర్ యాదవ్, చిట్యాల రాజేందర్, బదనకుర్తి గంగారెడ్డి, నాచుపల్లి తిరుపతి, అల్లడి మనుదీప్, కంతి రవి, పెద్దోల్ల లింగారెడ్డి, కాల రవి, కంతి రంజిత్, రోషన్, హరీష్, మోషే సురేష్, నాగులపేట నారాయణ, గుమ్మడి నరసయ్య, కన్క గంగాధర్, కన్క పోశయ్య, బాస నర్సారెడ్డి, గుండేటి శశి, లాడే రంజిత్, మరియు నాయకులు పాల్గొన్నరు.

## పచ్చి అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీ

- ఎమ్మెల్యే రవిశంకర్ స్థాయి మరిచి మాట్లాడారు
- అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాజకీయ నిబద్ధత ఏమిటో ముఖ్యమంత్రి కేసీఆర్ ను అడిగితే తెలుస్తుందని జీవన్ రెడ్డి మాట్లాడింది ఒకటైతే అర్థము చేసుకోకుండా నోరూపారేసుకోవడం మానుకోవాలని చూస్తూ ఊరుకోమని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్ననాళ్ళలో దళితులకు ఎంతో చేసిందన్నారు. ఒక దళితులకు ఎన్నో అవకాశాలను కల్పించారని జీవన్ రెడ్డి సహకారంతో నేను ఈ పొజిషన్లో ఉన్నానని అడ్లూరి చెప్పారు. మొన్న దళిత బంధు పతకములో అక్రమాలకు పాల్పడిన వారి చిట్టా ఉందని ముఖ్యమంత్రి అంటే ఆ విషయంపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడరన్నారు. ఇందులోనూ ముఖ్యమంత్రిని ఆన్ పార్లమెంట్ భాషలో మాట్లాడలేదని కేవలం దళితులకు బడ్జెట్ లో కేటాయించిన నిధులను ఎందుకు ఖర్చుచేయలేదని జీవన్ రెడ్డి ప్రశ్నించారన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా తెలంగాణ సమాజం చేత గౌరవింపబడుతున్న నాయకుడు జీవన్ రెడ్డి అని ఇలాంటి నాయకుడిపై చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ స్థాయి మరిచి మాట్లాడారని నోరు ఆదుపులో పెట్టుకోవాలని సత్యం హెచ్చరించారు. ఇద్దరు ఎమ్మెల్యేలకు ఏర్పడిన అభద్రత భావంతో



జీవన్ రెడ్డిపై అనవసరపు మాటలు మాట్లాడారన్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన జీవన్ రెడ్డిపై ఇంకోసారి అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని రవిశంకర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మేడిపెల్లి సత్యం హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, నాయకులు మున్న, గుండా మధు, బీరం రాజేష్, రమేష్ బాబు తోపాటు పలువురు ఉన్నారు.

## మహజన సోషలిస్టు పార్టీ మండల కన్వీనర్‌గా రామంచ యేసు

**వేలేరు ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** మహజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పీ) మండల కన్వీనర్ గా మండలం లోని పీచర గ్రామానికి చెందిన రామంచ యేసు మాదిగను నియమించినట్లు ఆపార్టీ జిల్లా ఇంఛార్జి మంద రాజు మాదిగ తెలిపారు. ఈసందర్భంగా రామంచ యేసు మాదిగ మాట్లాడుతూ....వేలేరు మండలం లోని ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. అలాగే మహజన సోషలిస్టు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో మండల కన్వీనర్ గా నియమించిన పార్టీ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, జిల్లా ఇంఛార్జి మంద రాజు మాదిగలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్, వేలేరు మండలాల ఇంఛార్జులు శాంతిసాగర్ మాదిగ, కనకం రాజయ్య మాదిగ, అక్కల శంకర్ మాదిగ, కళ్యాణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## "మేడే వర్థిల్లాలి" అసంఘటిత రంగ కార్మికులం

(కవిత)



మేము అడ్డమీది కూలీలం
మేము హమాలీలం, భవన
నిర్మాణ రంగ కార్మికులం
గనిలో వనిలో కారా?నాలో
పరిశ్రమించే, పరిప్లవించే
శ్రమ జీవన సౌందర్యం
మా సొంతం, దేశ సౌభాగ్యానికి
మేము మూలవేరులం
అణిచివేత అన్యాయం జరిగిన
చోట, నిరసన మా ఆయుధంగా
మలచి
మేడే స్ఫూర్తితో హక్కులను సాధించుకున్నోల్లం
స్థిరచరాస్తులు లేనోల్లం
రెక్కల కష్టం నమ్ముకున్న వాళ్ళం
పని తప్ప మరో యావ లేని
ఉత్తమ పని వాళ్ళం
మేము పారిశుద్ధ్య కార్మికులం
ఆటో రిక్షా వాళ్ళం
వాచ్మెన్లం, ఆయాలం, ఇంట్లో పని వాళ్ళం, ఎన్నని చెప్పను మా పనులను
పని కల్పించే వాళ్లే పరమాత్ములుగా భావించే వాళ్ళం శ్ర
మనే ఆత్మగౌరవంగా మలుచుకున్న వాళ్ళం

రచన:
అంకాల సోమయ్య, 9640748497
దేవరుప్పుల

## అంజన్న స్వాములకు ఆలయంలో భిక్ష

### ఏర్పాటు చేసిన ఎంపీటీసీ నర్సయ్య

**జనగామ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపురం నేలపోగుల గ్రామంలో ఆంజనేయ మాల ధారణ స్వాములకు ఎంపీటీసీ డా. గుగ్గిల్ల నర్సయ్య ఆంజనేయ స్వామి



ఆలయంలో భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సానికె నరసింహులు, నోముల వీరయ్య స్వామి, పరిధుల అంజయ్య స్వామి, మాలాదరణ సాములు రేగు కొమురయ్య, వట్టిపెల్లి శ్రీను, కేమిడీ సోమయ్య, మరాటి స్వామి, కన్నె స్వామి, సందీప్ కార్యక్రమం పాల్గొన్న జిల్లా ఓబీసీ సెల్ సభ్యులు జోగు రాజు, యువజన నాయకులు గైని ప్రవీణ్ నాగరాజు, శివశంకర్, చందు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వడగళ్ళ వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**జగిత్యాల ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ జగిత్యాల ఆర్డిఓ మాధురికి వినతి పత్రానికి సమర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు. ఈ సందర్భంగా రాష్ట్ర





ఉపాధ్యక్షులు ఎ.సి.ఎస్. రాజు మాట్లాడుతూ.... అకాల వర్షాలకు పంటలు మొత్తం నీటమునిగిపోయి, చేతికొచ్చిన పంట మొత్తం నీటిలో తడిచిపోయి ఆరుగాలం శ్రమించి పండించిన పంట మొత్తం నీటి పాలైందని, రాష్ట్రంలో అకాల వర్షాలు వడగళ్ల వానలతో నష్టపోయిన రైతులకు తీవ్రంగా పంట నష్టపోయిన రైతులకు క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టి నష్టపరిహారంగా ఇవ్వాలని మామిడి రైతులకు ఎకారానకి 80 వేల రూపాయలు, వరి మొక్కజొన్న నువ్వుల పంట రైతులకు 20 వేల సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెలి కాశీనాథం, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, బండి సత్యనారాయణ, చందా సుగుణకర్ రావు, సిరిపురం గంగారాం, వనమాల సత్యనారాయణ, ఒడ్డపెల్లి మురళి, షీలా గంగారాం, తునికి అంజన్న, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పట్టణంలో ఆదివారం విద్యుత్ అంతరాయం

కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు 11 కెవి లైను మార్పిడి పనుల వల్ల పట్టణంలోని భీముని దుబ్బ పాత ఆనంద్ షాపింగ్ మాల్ న్యూ మునిసిపల్ రథాల పంపు జగ్జీవ్ రావు చౌరస్తా పాత బస్టాండు కిన్నెర టాకీస్ ముత్యాల పోచమ్మ గుడి మొదలగు ఏరియాలలో 30-04-2023 ఆదివారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

# కార్మికు చట్టాల అణచివేత దుర్మార్గం

కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టినా...నిత్యం వారికే అన్యాయం జరుగుతోంది. వారినే యాజమా న్యాలు చులకన చేస్తున్నాయి. ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. మిద్దెలు,మేడెలు కడుతున్నా..వారికి గూడు ఉండడం లేదు. వ్యవసాయం నుంచి అన్నిరంగాల్లో వారి చెమట లేకుండా ఏ పనీ జరగడం లేదు. సర్వసంపదలు సృష్టించే శ్రామిక వర్గం అన్నది గుర్తింపు లేకుండా పోయింది. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు. మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం చిత్తశుద్ధి కానరావడం లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. కార్మిక వర్గాన్ని అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయి. కనీస వేతనాలు, అమలు కావడం లేదు. పనిదినాలు, పనిగంటలు అననవి లేకుండా పోతున్నాయి. దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలకే ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్న కారణంగా, కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారింది. కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఉద్యోగాలు తొలగించినా... నోటీసులు ఇవ్వకున్నా కార్మిక సంక్షేమ శాఖ చూసీచూడనట్లుగా ఉంటోంది. కార్మికుల పిల్లలకు విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్థాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికులు నోట్లో మట్టి కొడుతున్నా చట్టాలు పనిచేయడం లేదు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు.మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్ధతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యా లకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్థకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మాకులకు హక్కులు లేకుండా చేస్తున్న యాజామాన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితులనుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే సాధ్యం అయ్యాయి. కానీ ప్రభుత్వాలు కార్పోరేట్ కంపెనీల మోచేతి నీళ్లు తాగుతూ..కార్మికులకు ద్రోహం చేస్తున్నాయి.



కనీస పనిగంటు, కనీస వేతనాలు అమలు కావడం లేదు. వాటిని అమలు చేయాల్సిన యాజమాన్యాలు ఇంకా తమ బానిస భావన నుంచి బయటపడడం లేదు. కార్మికవర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల వలే పని చేయించారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురవుతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతి రేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియా కార్మికులు సమ్మె చేశారు. ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారు. 1886 చికాగో కార్మికుల పోరాటం,884 అక్టోబర్‌లో అమెరికా, కెనడాల ఆర్గనైజ్డ్ ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ల నాలుగవ మహాసభ జరిగింది. 1886 మే నుండి 8 గంటల పని చట్టబద్ధమైన పనిదినంగా వుంటుందని తీర్మానం చేసింది. మే 1వ తేదీన సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. 'మనిషి జీవితంలో రోజులో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య' అనే శాస్త్రీయ పద్ధతి కోసం పోరాడాలని నిర్ణయించారు. ఈ పిలుపుకు అశేషమైన స్పందన వచ్చింది. వేలాది మంది కార్మికులు అనేక సంస్థలు '8 గంటల పని దినం' కోసం మే1వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు.

1889లో ప్యారిస్‌లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ మేడేను అంతర్జాతీయ కార్మికదినంగా అమలు చేయాలని తీర్మానాన్ని రూపొందించింది. అప్పటి నుంచి మేడేను అధికారికంగా కార్మికలోకం జరుపు కుంటోంది. ఆతరవాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మికవర్గ కార్యక్రమాలు బాగా పెరిగాయి. ఈ అనుభవాను గుర్తించినా రానురాను ఈ ఆధునిక యుగంలో కార్పోరేట్ కంపెనీలన్నీ ప్రభుత్వాలతో కుమ్మక్కయి కార్మికులను అణచి వేస్తున్నారు. ఈ క్రమంలో మరో కార్మికోద్యమానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వాలు మేల్కొని అప్రమత్తంగా ఉండాల్సిందే.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## మంచి తండ్రి

దోమకొండ అనే ఊర్లో ఒక కుటుంబం ఉంది.ఆ కుటుంబంలో తల్లితండ్రి ఒక కొడుకు,ఒక బిడ్డ ఉంటుండే.తండ్రి రోజా కూలిపనికి పోయి డబ్బు తెచ్చి ఇంటి ఖర్చులకు భార్యకి ఇచ్చి మిగిలింది దాచి పెడుతుండేది.

కొడుకు కూడ ఎక్కువ చదువు ఒంటబట్టక అప్పుడప్పుడు కూలి



పన్లకి పోయినా ఆ డబ్బు తనకోసమే లెక్క లేకుండా ఖర్చు చేసుకునేది. కొడుకు అల్లరిచిల్లరగా తిరగడం,తన సంపాదన సరిపోక తండ్రికి తెలిసిన వాళ్ళ దగ్గర చిన్న చిన్నగా అప్పులు తీసుకోవడం చేయడం మొదలుపెట్టినట్టు తండ్రికి తెలిసి ఎన్ని సార్లు కోప్పడిన పెడ చెవిన పెట్టసాగాడు కొడుకు.

బిడ్డకి పెళ్లి చేసిపంపించారు.తల్లి ఈ కొడుకు చేసే అప్పులకి తిక్క పనులకు బాగా బెంగ పెట్టుకొని చివరకు మనోవ్యాధితో మరణించింది. తండ్రి తనకి తెలిసిన వారందరికీ చెప్పాడు ఇక మీదట తన కొడుక్కి అప్పులు ఇయ్యకూడదు. ఇంతకుముందు ఇచ్చిన అప్పులకి కూడా తనకి సంబంధం లేదు కట్టను అని.

ఒక పదిరోజులు ఇల్లు కదలకుండా ఇంటిదగ్గరే ఉండి తండ్రికి ఇంటిపనుల్లో సాయం చేయసాగాడు కొడుకు.ఇన్ని రోజులు ఎక్కడ తిరుగుతున్నాడో తెలియలేదు ఇప్పుడు ఇంటిపట్టునే ఉండడంతో కొడుక్కి అప్పులిచ్చిన వాళ్లంతా ఇంటికి వచ్చి గొడవ చేయసాగారు. ఇప్పుడు అప్పుడని కొడుకు వాయిదాలు తీసుకోవడం, తండ్రి కూడా తిడుతూ ఉండడంతో కొడుకు నాన్నా నేను చనిపోతా, ఉరిపెట్టుకొని అని బెదిరించడం, ఇలా జరుగుతున్నాయ్ రోజులు.

నువ్వే కష్టపడి నీ అప్పులు కట్టుకోవాలి. లేదు చనిపోతా అనుకుంటే ఇదుగో ఈ ఫలానా దూలం కింద ఉరి వేసుకో. అక్కడ ఒక్కచోటనే గట్టిగ ఉంది మన ఇల్లు. లేకుంటే ఇల్లు పాడైపోతుంది.నాకూ నిలువ నీడలేకుండా పోతుంది అని తండ్రి రోజూ కొడుకు ముందర అరిచేది.

ఒకరోజు తండ్రి నిద్ర లేవడు. కొడుకు చూసేటప్పటికి ఎప్పుడో నిద్రలో తండ్రి చనిపోయాడు.ఇరుగు పొరుగు వచ్చి తండ్రి అంత్యక్రియలు జరిపిస్తారు వారే తలాకొంత చందాలు పొగుచేసి.

రెండు రోజులు గడిచేటప్పటికి కొడుక్కి ఇక ఈ జీవితం కష్టం.నేనూ ఆత్మహత్య చేసుకోవడం తప్ప వేరే మార్గం లేదనుకుంటాడు.తండ్రి ఎప్పుడూ ఒక దూలం చూపించి ఇక్కడే ఉరి వేసుకో అని అంటుండే కదా ఆ దూలానికే వేసుకుంటా ఉరి అని తాడు వేసి తన మెడకు ముడి వేసుకోగానే దూలం విరిగి కింద పడుతుంది.దూలంతో పాటే నోట్ల కట్టలు పడతాయి. అవి లెక్కబెట్టగా లక్షల రూపాయలు ఉంటయి.

అయ్యో మా తండ్రి ఎంత మంచివాడు. చనిపోయినా, నాకు ఇంత డబ్బు మిగిల్చిపోయిండు. నేను ఒక్క రోజు కూడ నాన్నని గూర్చి అర్థం చేసుకునే ప్రయత్నం చేయలేదు.చదువు చెప్పిస్తే సరిగా చదువుకోలేదు. సంపాదన గూర్చి మంచి మాటలు చెప్పినా వినకపోతి.నీ అప్పులు నువ్వే కట్టుకో అని గట్టిగా చెప్పినప్పుడన్న బుద్ధి తెచ్చుకుని సరిగా ఉండకపోతి. కానీ నా తండ్రి మాటిమాటికి ఆ దూలానికి వేలాడి చనిపో అంటుంటే చనిపొమ్మంటున్నాడని కోపంగా తండ్రిని విసుక్కున్నానే కానీ మా నాన్న నా అప్పులన్ని తీర్చే డబ్బు మాత్రమే కాకుండా నా భావి కాలానికి కూడ కూడబెట్టిపోయాడు అని కుమిలి కుమిలి ఏడ్చాడు.అప్పులన్నీ కట్టేసి తర్వాతి కాలంలో ఎంతో బుద్ధిగా నడచుకున్నాడు.

తల్లిదండ్రులు ఎప్పుడూ శ్రవణకుమారిడిలా తమను కావడిలో మోసుకొని పొమ్మనరు.సమాజంలో ఒక మంచి పౌరులుగా మాత్రమే తమ పిల్లలు ఉండాలని కోరుకుంటరు.

– డా.భోజన్నగారి అనసూయ
నిజామాబాద్, 99898 22494.

# అభ్యుదయ కవి శ్రీశ్రీ

## ఏప్రిల్ 30... మహాకవి శ్రీ శ్రీ జయంతి

ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావుగా లబ్ద ప్రతిష్ఠులైన శ్రీశ్రీ (ఏప్రిల్ 30, 1910 – జూన్ 15, 1983). విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన వారిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులుగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షులుగా, సినిమా పాటల రచయితగా ఆయన సుప్రసిద్ధుడు. శ్రీశ్రీ హేతువాది, నాస్తికులు. మహాకవిగా శ్రీశ్రీ విస్తృతామోదం పొందారు. శ్రీశ్రీ పుట్టిన దినం గురించి, ఫిబ్రవరి



1, 1910 న జన్మించానని ఆయన విశ్వసిం చినా, పరిశోధకులు కొందరు 1910 ఏప్రిల్ 15న జన్మించారని పేర్కొన్నా, విశాఖపట్నం పురపాలక సంఘం వారు ఖరారు చేసిన తేదీనే 1910 ఏప్రిల్ 30 అని విరసం వారు స్పష్టీకరించారు. శ్రీరంగం సూర్యనారాయణకు దత్తుడగుట వలన ఇతను ఇంటిపేరు శ్రీరంగంగా మారింది. ప్రాథమిక విద్యాభ్యాసం విశాఖపట్నంలో చేసారు. 1925లో ఎస్ ఎస్ ఎల్ సీ వుత్తీర్ణుడు అయినారు. అదే సంవత్సరం వెంకట రమణమ్మను పెళ్ళి చేసుకున్నారు. 1931 లో మద్రాసు విశ్వ విద్యాలయంలో బియ్యే (జంతుశాస్త్రము) పూర్తి చేసారు.

1935లో విశాఖ లోని మిసెస్ ఎ వి ఎస్ కాలేజీలో డిమాన్స్ట్రేటరుగా చేరారు. 1938లో మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తరువాత ఆకాశవాణి, ఢిల్లీ లోను, మిలిటరీ లోను, నిజాము నవాబు వద్ద, ఆంధ్ర వాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు. 1933 నుండి 1940 వరకు ఆయన రాసిన మహాప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, గర్జించు రష్యా వంటి గొప్ప కవితలను సంకలనం చేసి మహాప్రస్థానం అనే పుస్తకంగా ప్రచురించారు. తెలుగు సాహిత్యపు దశనూ, దిశనూ మార్చిన పుస్తకం అది.1935లో విశాఖ లోని మిసెస్ ఎ వి ఎస్ కాలేజీలో డిమాన్స్ ట్రేటర్ గా చేరారు. 1938లో మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తరువాత ఆకాశవాణి, ఢిల్లీ లోను, మిలిటరీ లోను, నిజాము నవాబు వద్ద, ఆంధ్ర వాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు.

1947లో మద్రాసుకు తిరిగి వచ్చి అక్కడే స్థిరపడ్డారు. తన రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తూ మరిన్ని గొప్ప రచనలు చేసారు. ఎన్నో సినిమాలకు పాటలు, మాటలు రాసారు. 1949లో ఒక బాలికను దత్తత తీసుకున్నారు. 1956లో సరోజను రెండవ భార్యగా వివాహమాడారు.

1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరఫున శ్రీశ్రీ చురుగ్గా ప్రచారం నిర్వహించారు. హనుమాన్ జంక్షన్లో ఒక ప్రచార సభలో, ఆయన ఆరోగ్యం దెబ్బతిని, కొన్ని నెలల పాటు ఆసుపత్రిలో ఉండవలసి వచ్చింది. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తీవ్రంగా ఉన్న సమయంలో, శ్రీశ్రీ, వావిలాల గోపాలకృష్ణయ్యతో కలిసి, ఖమ్మంలో సమైక్య వాదాన్ని వినిపిస్తూ ప్రదర్శన జరిపారు.

శ్రీ శ్రీ ఎన్నో పురస్కారాలు పొందారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, మొదటి "రాజా లక్ష్మీ ఫౌండేషను" అవార్డు తదితరాలు. అభ్యుదయ రచయితల సంఘానికి (అరసం) అధ్యక్షుడిగా పనిచేసారు. 1970లో ఆయన షష్టిపూర్తి ఉత్సవం సందర్భంగానే అధ్యక్షుడుగా విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది. 18 వ ఏట 1928 లో "ప్రభవ" అనే కావ్య సంపుటిని ప్రచురించారు. 1950 లో మహాప్రస్థానం కావ్యం మొదటిసారిగా ప్రచురితమైంది. మహాప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, బాటసారి, భిక్షువర్షీయసి మొదలైన కవితల సంపుటి అది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఈ కావ్యం అత్యున్నత స్థానంలో నిలిచి శ్రీశ్రీని మహాకవి చేసింది. తరువాత మరోప్రస్థానం, ఖడ్గ సృష్టి అనే కవితా సంకలనాలను, చరమరాత్రి అనే కథల సంపుటిని, రేడియో నాటికలు రచించారు. తెలుగు వారిని ఉర్రూతలూగించిన ఎన్నో గొప్ప సినిమా పాటలను అయన రచించారు. అల్లూరి సీతా రామ రాజు సినిమాకు రాసిన "తెలుగు వీర లేవరా.." అనేది శ్రీశ్రీ రాసిన ఆణిముత్యాల్లో ఒకటి. రెండవ భార్య సరోజతో కలిసి సినిమాలకు మాటలు రాసారు.

తెలుగులో మొట్టమొదటి డబ్బింగ్ సినిమా ఆహుతికి శ్రీ శ్రీ మాటలు పాటలు వ్రాశారు.

బి.విఠలాచార్యతో పరిచయం కలిగిగాక, అయన కన్నడలో తీసిన కన్యాదానం అనే సినిమాను తెలుగులో కూడా నిర్మించదలచి శ్రీశ్రీని రచయితగా నియమించుకున్నారు. శ్రీ శ్రీ మైసూరులో వుండి ఒక్కరోజులో 12 పాటలు వ్రాశారు. ఇది ప్రపంచ చలనచిత్ర లోకంలో ఒక రికార్డు!

మనసున మనసై (డాక్టర్ చక్రవర్తి)

హలో హలో ఓ అమ్మాయి (ఇద్దరు మిత్రులు) నా హృదయంలో నిదురించే చెలి (ఆరాధన) తెలుగువీర లేవరా (అల్లూరి సీతారామరాజు) పాడవోయి భారతీయుడా (వెలుగు నీడలు) శ్రీ శ్రీ గీతాలలో కలికి తురాయిలు.

తెలుగే మన జాతీయ భాష కావాలనేది తన అభిమతం అన్నారు. ఇది భాషా దురభిమానంతో అంటున్న మాటకాదని, తెలుగు భారతదేశం అంతకీ జాతీయభాష కాగల అర్హత గలదని జె.బి.యస్. హాల్డేన్ అన్నారని, సంస్కృత పదాలను జీర్ణించుకున్న కారణంచేత, అటు ఉత్తరాదివారికీ, ద్రావిడ భాషా కుటుంబంలో ఒకటి కావడంవల్ల ఇటు దక్షిణాది వారికీ, తెలుగు నేర్చుకోవడం చాలా సులభమని హాల్డేన్ పండితుని వాదనతో శ్రీ శ్రీ ఏకీభవిస్తున్నానన్నారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# మలేరియా రహిత భారతం సాధ్యమా?

ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలు 2007 నుంచి ప్రపంచ మలేరియా దినం నిర్వహించుట ఆనవా యితీగా వస్తున్నది. 2000 సంవత్సరం నుంచి మలేరియా నిర్మూలన, రోగ నిర్ధారణ, వైద్య రంగాల్లో ప్రపంచ దేశాలు గుణాత్మక ఫలితాలను సాధించి పిల్లలతో పాటు పెద్దలను మలేరియా నుంచి కాపాడటం జరుగుతోంది. గత రెండు దశా బ్దాలుగా 7 మిలియన్ల ప్రజలను మలేరియా నుంచి కాపాడటం, ఒక బిలియన్ జనులకు మలేరియా సోకకుండా జాగ్రత్తలు చర్యలు తీసుకోవడం జరిగింది. 'ప్రపంచ మలేరియా దినం –2023' నినాదంగా 'జీరో మలేరియా దిశగా అడుగులు : పెట్టుబడిలు, ఆవిష్కరణలు, అమలు' అనే అంశాన్ని తీసుకొని సామాన్యులకు అవగాహన కల్పిస్తున్నారు. రాబోయే రోజుల్లో దాదాపు అన్ని ప్రపంచ దేశాలు 'జీరో మలేరియా' దేశాలుగా రూపాంతరం చెందే దిశలో అడుగులు వేయడం సంతోషదాయకం.

### దక్షిణ ఆఫ్రికా దేశాల్లో మలేరియా ముప్పు

ప్లాస్మోడియం పరాన్నజీవి వల్ల సంక్రమించే మలేరియా ప్రాణాంతకమైన వ్యాధిగా గుర్తించబడింది. ఆడ అనాఫిలిస్ దోమ కాటు వల్ల మానవులకు సోకే మలేరియా వల్ల అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి అధిక జనాభా కలిగిన దేశాల్లో ప్రమాదకరంగా మారడం విచారకరం. విశ్వవ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి ఏటా 229 మిలియన్ల ప్రజలు కొత్తగా మలేరియా బారినపడుతున్నారని 'ప్రపంచ మలేరియా నివేదిక –2020' తేల్చింది. 2019లో 4.09 లక్షల మలేరియా మరణాలను ప్రపంచవ్యాప్తంగా గమనించారు. విశ్వవ్యాప్తంగా 106 దేశాలకు సంబంధించిన 3.3 బిలియన్ల జనులు మలేరియా బారిన పడే ప్రమాదపు అంచున ఉన్నారు. ప్రపంచ మలేరియా నివేదిక ప్రకారం 2018 ప్రకారం ప్రపంచ మలేరియా కేసుల్లో 93 శాతం ఆఫ్రికా దేశాల్లోనే బయట పడటమా కాకుండా 94 శాతం మరణాలు రికార్డు కావడం జరిగింది.



### మలేరియా రహిత దేశాలు

ప్రపంచ దేశాలు మలేరియా నిర్మూలనకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని, కొన్ని దేశాలు 'మలేరియా రహిత దేశాలు'గా ప్రకటించబడ్డాయని ఐక్యరాజ్యసమితి అభినందన పూర్వకంగా హర్షాన్ని వ్యక్తం చేసింది. వరుసగా 3 ఏండ్ల పాటు మలేరియా కేసులు నమోదు కాని దేశాలను 'మలేరియా రహిత దేశాలు'గా ఐరాస ప్రకటిస్తున్నది. 2007లో యుఎఇ, 2016లో శ్రీలంక లాంటి 9 దేశాలను ఐరాస జీరో మలేరియా దేశాలుగా ప్రకటించింది. 2025 నాటికి మరో 25 దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు పటిష్టమైన కార్యాచరణ అమలు పరుస్తున్నాయి. 2019లో మలేరియా కేసులు బయటపడుతున్న 87 దేశాల్లో 46 దేశాలు 10 వేల కన్న తక్కువ కేసులను నమోదు చేశాయని, 2000లో 26 దేశాలు మాత్రమే ఉన్నాయని ఐరాస గుర్తు చేసింది. 2020 నాటికి మరో 24 దేశాలు గత 3 ఏండ్లుగా మలేరియా కేసులు నమోదు కాలేదని, వీటిలో 11 దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరాయని వివరించింది. చైనా, ఇరాన్, మలేషియా లాంటి మరో 8 దేశాలు 2020 నాటికి 'జీరో మలేరియా' దేశాలుగా గుర్తించబడినవి. భూటాన్, కోస్టారికా, నేపాల్‌లు ఏడాదికి 100 లోపు కేసుల నమోదుతో మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయి.

### భారత్‌లో మలేరియా

1947లో భారత్ జనాభా 330 మిలియన్లు ఉండగా, అందులో ప్రతి ఏటా 75 మిలియన్ల ప్రజలకు మలేరియా సోకడం జరిగింది. 1994లో కేసుల సంఖ్య 2.51 మిలియన్, మరణాలు 0.99 మిలియన్ గుర్తించారు. 2019లో 2.86 లక్షల కేసులు నమోదు కాగా, అక్టోబర్– 2020 వరకు 1.57 లక్షల మలేరియా కేసులు నమోదైనాయి. 2000లో 29,500 మరణాలు నమోదు కాగా, 2019లో మలేరియా మరణాల సంఖ్య గణనీయంగా పడిపోయి 7,700లకు చేరడం శుభ పరిణామంగా గుర్తించారు. ఇండియాలో మలేరియా లాంటి 'వాహక జీవి ద్వారా కలిగే వ్యాధి (వెక్టర్ బార్న్ డిసీజెస్)' జాబితాలో డెంగ్యూ, ఫైలేరియాసిస్, కాలా–అజర్, జపనీస్ ఎన్సిఫలైటిస్, చికెన్ గున్యా లాంటి ప్రమాదకర రోగాలు దేశ వైద్యరంగానికి సవాళుగా నిలిచాయి. ఐరాస రూపొందించిన 'ప్రపంచ మలేరియా నివేదిక– 2020 'గణాంకాల ప్రకారం ఇండియాలో మలేరియా నివారణ చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తేల్చింది. 2018 గణాంకాలతో పోల్చితే 2019 లో మలేరియా కేసులు 21.3 శాతం, మరణాలు 20 శాతం తగ్గాయని తెలుస్తున్నది. ఇండియాలో 2000– 19 మధ్య రెండు దశాబ్దాల కాలంలో మలేరియా కేసులు 83.34 శాతం, మరణాలు 92 శాతం తగ్గడంతో 'మిలినియమ్ డెవలప్‌మెంట్ గోల్స్ –6' సాధించటంలో సఫలమైనట్లు గమనించారు. మన దేశంలో పశ్చిమ బెంగాల్, జార?ండ్, చత్తీస్‌గఢ్, ఎంపిల్లో అధిక మలేరియా కేసులను గమనించి, 'హై బర్డన్ టు హై ఇంపాక్ట్' ప్రణాళికలను అమలుపరిచారు.

2027 నాటికి ఇండియాను 'మలేరియా రహిత దేశం'గా ప్రకటించడానికి అనేక పటిష్ట కార్యక్రమాలను ప్రభుత్వాలు చేపట్టడం జరుగుతోంది. మలేరియాకు కారణమైన దోమ కాటును నివారించడం ప్రథమ కర్తవ్యంగా భావించాలి. దోమ కాటు నివారణకు దోమ తెరలు, దోమలను వికర్షించే క్రీమ్‌లు /ద్రవాలు /కాయిల్స్ / మ్యాట్స్ వాడటం, శరీర అవయవాలు కప్పుకునేలా దుస్తువులు ధరించడం, డోర్‌లకు నెట్స్ అమర్చుకోవడం లాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మురికి నీటినిల్వలు లేకుండా స్వచ్ఛ భారత్ నిర్వహించడం లాంటివి మలేరియా నిర్మూలనకు దోహదపడతాయి. మలేరియా నివారించదగిన వ్యాధి. సరైన అవగాహనతో అడ్డుకట్ట వేయడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. మలేరియా సోకినా భయపడకుండా అందు బాటులో ఉన్న సరైన చికిత్సతో సకాలంలో వైద్య సలహాలు తీసుకుంటే ప్రాణాపాయం తప్పుతుంది. కరోనా విపత్తు విజృంభణతో మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించాల్సి రావచ్చని మరువరాదు.


### మలేరియా కట్టడి మార్గాలు

దశాబ్దాలుగా మానవాళిని పట్టి పీడిస్తున్న భయంకర మలేరియా వ్యాధిని కట్టడిచేయదడానికి అంతర్జాతీయ సమాజం నడుం బిగించడం సంతోషదాయకం. మలేరియా నివారణకు వివిధ దేశాలు వివిధ రకాలైన కార్యాచరణలను అమలు పరచడంలో సఫలీకృతం కావడం గమనిస్తున్నాం. మలేరియా కట్టడికి ప్రభుత్వాల రాజకీయ నిర్ణయాలు ప్రధానమైనవిగా గుర్తించారు. మలేరియాను సమర్థవంతంగా కట్టడి చేయడానికి దోమల నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, వ్యాధి నిర్ధారణ, సరైన చికిత్సల పట్ల ప్రభుత్వాలు సకారాత్మక చర్యలు తీసుకోవడంతో పాటుగా అవసర నిధుల కేటాయింపు సమయానుకూలంగా జరగాలి.

మలేరియాకు చికిత్స కన్నా నివారణే సులభమని గమనిస్తూ, మలేరియా రహిత భారత దేశ నిర్మాణంలో మనందరం చేయిచేయి కలిపి ఆరోగ్య భారతాన్ని సుసాధ్యం చేద్దాం.

# సింగరేణి కార్మికుల కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయాలి

మేడే అనగానే తెలంగాణలో సింగరేణి, ఆర్టీసీ కార్మికులే గుర్తుకు వస్తారు. అనేక సంస్థలు ఉన్నా ఈ రెండు సంస్థల్లో కార్మికులకు ఇంకా న్యాయం జగాల్సి ఉంది. శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఆ వ్యవస్థనే రద్దు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ ఇప్పుడు వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలి. శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఆదుకుని వారికి ఉద్యోగ భరోసా కల్పించాలి.కేంద్ర ప్రభుత్వంతో సమానంగా ఉద్యోగులకు వేతనాలు ఇస్తామని ముఖ్యమంత్రి ఎలాగూ హామీ ఇచ్చారు కనుక కోల్ ఇండియాలో జరిగిన ఒప్పం దాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది. ప్రధానంగా సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహిస్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమ యంలో వారి పోరాటం మరువలేనిది. ప్రపంచ కార్మిక దినో త్సవం స్ఫూర్తితో కార్మికులు మరింతగా ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయవనరుగా ఉన్న కార్మి కులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్‌లో గెలిచిన టిఆర్ఎస్ ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కా రానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడు తామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్తాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించబడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజ మాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. సీఎం కేసీఆర్ సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారు. కోల్ ఇండియా ఒప్పందాలను అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.





## అందుబాటులో కొనుగోలు కేంద్రాలు

### సమస్యలు రాకుండా చూడాలి

**జనగామ,ఏప్రిల్29(ప్రజా మంటలు):** ఎన్నో కష్టాలు పడి పంట పండించిన రైతుకు గిట్టుబాటు, మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతుబంధు సమితి కన్వీనర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. మార్కెట్‌కు సరుకు తెచ్చే రైతుకు ఏలాంటి కష్టం కలుగకుండా చూడాలని, కొనుగోళ్లలో జాప్యం లేకుండా, హమాలీల సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. రైతు నుంచి సరుకులు కొనుగోలు చేసిన 24గంటల్లో బస్తాలను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు అమలు చేసే విషయంలో హమాలీలు నిరసనకు దిగితే సమీప ప్రాంతాల్లో ఐకేపీ కేంద్రాల్లో పనిచేసే హమాలీలను రప్పించాలని ఆదేశించారు. వర్షాలు పడే అవకాశంఉన్నందున పంటలకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్ యార్డుకు వచ్చే ఏ ఒక్క రైతుకూ నష్టం వాటిల్లకుండా మద్దతు ధర లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. తద్వారా రైతులకు ప్రభుత్వ మద్దతు, గిట్టుబాటు అందుతుందన్నారు.తేమ సాకుతో కొనుగోలు నిరాకరించవద్దని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా కమిషన్ ఏజెంట్లు, ట్రేడర్లు రైతులకు తప్పనిసరి తక్‌పట్టీలు ఇచ్చే విధంగా చూడాలని, ప్రతీ కొనుగోలు నిబంధనల ప్రకారం జరగకుంటే కమిషన్ ఏజెంట్లకు నోటీసులు ఇవ్వాలని అన్నారు. హమాలీల విషయంలోనూ పూర్తిగా నిబంధనలను పాటించాలన్నారు.

## వ్యక్తిగత మరుగుదొడ్లు తప్పనిసరి

### వందశాతం పథకం అమలు కావాలి

**జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్29(ప్రజా మంటలు):** ప్రతి గ్రామంలోప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండి తీరాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సూచించారు. ఈ విషయాలపై చివరి ప్రయత్నంగా ప్రజలను చైతన్యం చేయాల



న్నారు. వ్యక్తిగత మరుగుదొడ్డి అవసరం గురించి ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా చెప్పి నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు గ్రామాల్లో జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు పూర్తిస్థాయిలో పన్నుల వసూలు జరిగిన గ్రామాలను ప్రోత్సహించాలని అన్నారు. జిల్లాలో 100శాతం మరుగుదొడ్ల నిర్మాణం జరిగేలా ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఇకపోతే ఎండల తీవ్రత,కరోనాను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. గత కొన్ని రోజులుగా ఎండల తీవ్రత అధికంగా ఉందని., అలాగే మరిన్ని రోజులు ఇదే విధంగా ఎండల తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నం దున ఇళ్లకే పరిమితం కావాలన్నారు. గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఏదైనా అత్యవసర పని ఉంటే తప్ప మధ్యాహ్నం సమయాల్లో బయటకు వెళ్ళరాదని, ఒక వేళ వెళ్లినా కూడా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువులు, పక్షులు కూడా తాగు నీటికి ఇబ్బంది పడకుండా ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆలోచించి తమ ఇంటి పరిసరాల్లో వాటి కోసం ప్రత్యేకంగా నీటి తొట్టిలను ఏర్పాటు చేయాలని ప్రజలను కోరారు.

## చేపల అమ్మకాలతో పెరిగిన ఉపాధి

### మత్స్యకారుల్లో ఆనందం

**ములుగు,ఏప్రిల్29(ప్రజా మంటలు):** ఎన్నో ఏళ్ల తరవాత తమకు వృత్తిపరంగా లాభం వచ్చిందని గణపురం మండల ప్రాంతంలోని మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. చెరువుల్లో నీరు నిండడం వల్లనే ఇది సాధ్యమయ్యిందన్నారు. అలాగే తమకు ప్రోత్సాహం ఇచ్చిన ప్రబుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గణపురం కేంద్రంలోని గణపసముద్రం సరస్సులో చేపలు పట్టే కార్యక్రమం పండుగలా మారింది. సరస్సుల్లో పెద్ద ఎత్తున చేపలు చెరువులో పెరిగాయి. గణపురం, బుద్దారం, గాంధీనగర్, మైలారం, నారాయగిరిపల్లి, దుం పిల్లపల్లి గ్రామాలకు చెందిన మత్స్యకారులు చేపలను అమ్ముకుని ఉపాధి పొందు తున్నారు. చేపలు పడతారని ప్రచారం కావడంతో పెద్ద సంఖ్యలో జనం చేపలు కొనేందుకు ఎగబడ్డారు. సరస్సు ప్రాంగణంలో టెంట్ వేసి చేపలను విక్రయించారు. గత వంద సంవత్సరాలుగా ఎప్పుడూ సరస్సు ఎండిపోకపోవడంతో ఎన్నో రకాల దేశవాలి చేపలు ఉండటం వల్ల ఇక్కడి చేపలను కొనుగోలు చేసేందుకు వివిధ ప్రాంతాల ప్రజలు ఆసక్తి చూపిస్తారు.

## కాళేశ్వరంతో మారిన దశ

### సస్యశ్యామలం కానున్న జనగామ ప్రాంతం

**జనగామ,ఏప్రిల్29(ప్రజా మంటలు):** దేవాదుల కంటే పదింతల పెద్దదైన కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడంతో దశ మారిందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్, టీడీపీ అడ్డుకునేందుకు రైతులను రెచ్చగొట్టి హైకోర్టులో, గ్రీన్ ట్రిబ్యూనల్‌లో కేసులు వేయించాయని ఆయన ఎద్దేవా చేశారు. దుర్భిక్ష ప్రాంతమైన జనగామను సస్యశ్యామలం చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు



తరలిస్తామని ఆ మేరకు పనులు చేయిస్తున్నారని తెలిపారు. గోదావరిపై మేడిగడ్డ వద్ద నిర్మిస్తున్నప్రాజెక్టు పూర్తయితే 200 టీఎంసీల నీటిని సాగు, తాగునీటికి అందించొచ్చని ఆయన స్పష్టం చేశారు. గోదావరి నదిపై మేడిగడ్డ వద్ద నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయి 200 టీఎంసీల నీటిని వినియోగంలోకి రావడంతో ఉత్తర తెలంగాణలో భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఏడాదిలో రెండు పంటలకు ఢోకా ఉండదని అన్నారు. దేవాదుల కంటే పదింతల పెద్ద ప్రాజెక్టు అయిన కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడం అద్భుతమని అన్నారు. టీడీపీ, కాంగ్రెస్ హయాంలో దేవాదులను 16ఏళ్లు నిర్మిస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 16నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ముందుకు పోతుంటే ప్రతిపక్షాలు అడ్డుకునేందుకు రైతులను రెచ్చగొట్టి హైకోర్టులో, గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేశాయని అన్నారు.

రాబోయే మరో 20 ఏళ్లు టీఆర్ఎస్ ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని, ఉద్యమ నేత కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలువబోతోందని అన్నారు. రైతును రాజు చేయడమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఎకరాకు రూ.5 వేలు అందించేందుకు నిర్ణయించారని తెలిపారు.







## బ్రహ్మ మురారి సురార్చిత లింగం నిర్మల భాసిత శోభిత లింగం

### అలరిస్తున్న శివపురాణం

**జగిత్యాల ఏప్రిల్ 29( ప్రజా మంటలు):** శుభమస్తు కల్యాణ మండపంలో వేద పండితులు, బ్రహ్మశ్రీ తి గుళ్ల విశు శర్మ చే నడుస్తున్న శివపురాణం, ప్రవచన కార్యక్రమం శనివారం 6వ రోజుకు చేరింది. ప్రతిరోజు ఉదయం శివలింగానికి అభిషేకాలు జరుపు తున్నారు. మహిళలు శివపురాణం సందర్భంగా ప్రతిరోజు వత్తులు వెలిగి స్తున్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాల చరిత్ర విన్న భక్తులు లింగ రూపంలో వేసిన ముగ్గు చుట్టూ దీపాలు వెలిగించారు లాస్య అకాడమీ గుండి యమునా ఆధ్వర్యంలో శిక్షణార్థులు చిరంజీవులు శార్వాణి, వేద కృతి నృత్యము ఆకట్టుకుంది. మాజీ కౌన్సిలర్ న్యాయవాది రేపల్లె హరికృష్ణ శివపురాణం గూర్చి తన అనుభవాన్ని వివరించారు అనంతరం నిర్వాహకులు న్యాయవాది సుబ్రహ్మణ్యం, హరికృష్ణ లను స్వామివారి శేష వస్త్రముతో సత్కరించి ప్రసాదం అందజేశారు. నిర్వాహకులు అశోక్ బాబు రమాదేవి దంపతులు భక్తులకు మధ్య మధ్య మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నారు.ప్రవచనాలు వినే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. శనివారం ద్వాదశ జ్యోతిర్లింగాల





వైభవం, గంగ అవతరణ, భక్త సిరియాల చరిత్ర, ఘట్టాలను విశుశర్మ ఎంతో హృద్యంగా వివరించారు. కార్యక్రమనిర్వాకులువూటు రి అశోక్ బాబు , రమాదేవి ,దంపతులు ప్రతిరోజూ రెండు పూటలా రోజు కో విధమైన ప్రసాదం ప్యాకెట్లను అందిస్తున్నారు.రేపు ఆదివారం నాడు శివ కళ్యాణం జరపడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అన్నదాన కార్యక్రమం తో శివపురాణం ముగుస్తుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ,అశోక్ బాబు, రమాదేవి దంపతులు తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో బొల్లం చంద్ర ప్రకాష్ గుప్తా, రేవతి ,బొల్లం వంశీకృష్ణ, స్పందన, రేణిగుంట రామారావు, శ్రీదేవి,ఉమాశంకర్, సృజన ,ఊటూరి ఓంకార్ నాథ్, మమత, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, మరియు ఊటూరిబ్రదర్స్ ,దాస బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంతో నీటిగోస తీరుతోంది

### ఎండాకాలంలోనూ నీటి నిల్వలు: ఎమ్మెల్యే

**నిజామాబాద్,ఏప్రిల్29 (ప్రజా మంటలు):** తెలంగాణ అంటేనే ఒక గొప్ప చరిత్ర.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యాక రాష్ట్రానికి మరో చరిత్ర సృష్టించబోతున్నదని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. మన సత్తా ఏమిటో కెసిఆర్ రుజువు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఒక అద్భుతం కాళేశ్వరంతో సాక్షాత్కరించిందని, ఎండా కాలంలోనూ చెరువుల్లో నీటిని నింపిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. రాష్ట్ర ప్రజలను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న కేసీఆర్ ఆకాంక్షకు ప్రతిరూపంగా ప్రాజెక్టు నిర్మాణం సాగుతోందని అన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుతోనే 70 ఏళ్లు దరిద్రం వదలిందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఉత్తర తెలంగాణలో 37 లక్షల ఎకరాలకు సాగునీరు నిరంతరం అందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కడుతుంటే కాంగ్రెస్ వాళ్లు అప్పులు చేసి కట్టడం కూడా గొప్పేనా అంటూ హేళన చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు నీటిని చూసి కళ్లు కుడుతున్నాయని అన్నారు. భవిష్యత్ తరాలు సీఎం కేసీఆర్‌ను అపర భగీరథుడిగా చెప్పుకుంటా యని అన్నారు. అన్నారం, మేడిగడ్డ, కన్నెపల్లి, సుందిళ్ల ఈ మారు మూల గ్రామాలు నిన్నటి వరకు బాహ్య ప్రపంచానికి తెలియదని, ఈరోజు ఆ పల్లెల గురించి ప్రపంచం చెప్పుకుంటుందంటే ఆ గొప్పతనమంతా కేసీఆర్‌దే అన్నారు. 70 ఏళ్లుగా ఈ ప్రాంతాల మీదుగా గోదావరి జలాలు వృథాగా వెళ్లి సముద్ర గర్భంలో కలుస్తుంటే చూసుకుంటూ కూర్చున్న కాంగ్రెసోళ్లు ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కడితే.. విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందు తారని, ఇప్పుడు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ప్రాంతాలు ఎలా ఉన్నాయో అంతకంటే ఎక్కువ రెట్టింపు కాళేశ్వరంతో రూపురేఖలు మారుతాయన్నారు. ప్రాజెక్టులు పూర్తయ్యాక ఎక్కడికక్కడ మత్స్య కారులు చేపలు పట్టుకొని విక్రయించుకునేందుకు ఫిష్ మార్కెట్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే మత్స్యకారులకు ప్రభుత్వం సబ్సిడీ కింద మోటార్ బైక్‌లను కూడా అందజేస్తుం దన్నారు. రాష్ట్రంలోని అన్ని కుల వృత్తులకూ ఆర్థిక వనరులను సమకూర్చాలన్నదే కేసీఆర్ లక్ష్యమ న్నారు. అందులో భాగంగానే రూ. 5 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారన్నారు. ఎండాకాలంలో గొర్రెలు వాతావరణాన్ని తట్టుకునేలా ఈ దాణా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిస్తోందని అన్నారు.



## అంజలి మీడియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌరాణికులు విశ్వనాథ శర్మకు నిర్వాహకులకు సత్కారం

**జగిత్యాల ఏప్రిల్ 29 (ప్రజా మంటలు):** శివపురాణం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆరవ రోజుకు చేరుకోగా శనివారం అంజలి మీడియా ఫౌండేషన్ మహిళా కోఆర్డినేటర్ నమిలికొండ సాకేత పౌరాణికులు విశ్వనాథ శర్మ నిర్వాహకులను సత్కరించారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్ రెడ్డి, తౌటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ముందు జాగ్రత్తలతోనే ప్రమాదాల నివారణ

### తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్న అధికారులు

**హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజా మంటలు):** వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. దీనికి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఒక కారణమైతే.. అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నా సమాచారం ఇవ్వడంలో ఆలస్యం కారణంగా మవడం భారీ నష్టం సంభవిస్తోంది. గోదాములు, నివాస గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, చిన్న పరిశ్రమల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్‌మాల్స్, గోదాములు, తాత్కాలిక పందిర్లలో ఎక్కువ ప్రమాదాలు విద్యుదాఘాతంతో జరిగే అవకాశం ఉంది. పాఠశాలలు, షాపింగ్‌మాల్స్, ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా తప్పించుకునేందుకు వీలుగా చర్యలు తీసుకుని, అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలన్నారు. అధిక విద్యుత్తు వాడుతున్న పరిశ్రమలు వందల్లోనే ఉన్నాయి. వేసవిలో పరిశ్రమల్లో అజాగ్రత్త వహిస్తే భారీగా నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. ఇలాంటి సమయంలో మంటలు వ్యాపించకుండా జాగ్రత్త పడితే ప్రమాదాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని అగ్నిమాపక అధికారులు అన్నారు. ఈ వేసవిలో ఆయా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాద´కరమైన వస్తువులు, రసాయనాలు, త్వరగా మండే స్వభావం ఉన్న పరిశ్రమలు తప్పని సరిగా జనావాసాలకు దూరంగా పారిశ్రామిక ప్రాంతాల్లో మాత్రమే స్థాపించాలి. పరిశ్రమల్లో యంత్రాలకు, సరకు, ముడి సరకు నిల్వలను వేర్వేరు గదుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు అగ్ని కీలలు పరిశ్రమ మొత్తం వ్యాపించక ముందే పొగను గుర్తించి హెచ్చరించే పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. నిప్పును గుర్తించగానే ఇతర కార్మికులను హెచ్చరించేందుకు అలారం అందుబాటులో ఉంది. పరిశ్రమలో కప్పుల నుంచి నీటి జల్లులు కురిపించే పరికరాలు లభిస్తున్నాయి. వీటితో పాటు అత్యాధునిక సాంకేతిక సాధనాలతో ప్రమాదాలను అరికట్టవచ్చిన అన్నారు. ఆయా పరిశ్రమలు లేదా సంస్థలు ఎండా కాలంలో ప్రమాదాల నివారణకు తగినంత నీరు, అగ్నిమాపక సాధనాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

## ఇద్దరు మావో సానుభూతిపరుల అరెస్ట్

### జిలిటెన్ స్టిక్స్, డిటోనేటర్ల స్వాధీనం

**కుమ్రంభీం ఆసిఫాబాద్,ఏప్రిల్29(ప్రజా మంటలు):** నిషేధిత మావోయిస్టు కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇద్దరు సానుభూతిపరులను కుమ్రంభీం ఆసిఫాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. వీరివద్ద నుంచి జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ తెలిపారు. శనివారం కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం జిల్లేడ గ్రామానికి చెందిన కోట ఆనంద్‌రావు, నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కోరిటికల్ గ్రామానికి చెందిన చెన్నగోని గణెళిశ్ అలియాస్ అభిరాం ను శుక్రవారం కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, పెంచికల్పేట్ పోలీసులు ఆగర్ గూడ గ్రామ శివారులో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టుకున్నారని తెలిపారు. మావోయిస్టు దళానికి పేలుడు పదార్థాలు, పార్టీ పత్రాలను బెజ్జూర్ అటవీ ప్రాంతంవైపు తీసుకెళ్తుండగా వీరిని పట్టుకుని విచారించగా వివరాలు వెల్లడించారని ఎస్పీ పేర్కొన్నారు.

కోట ఆనంద్‌రావు ప్రజా సంఘాలలో పని చేస్తూ సీపీఐ మావోయిస్ట్ పార్టీ దళంలో చేరే వ్యక్తులను ప్రోత్సహిస్తూ రిక్రూట్‌కు పాల్పడుతున్నాడని ఆయన వివరించారు. మావోయిస్టులు వచ్చినప్పుడు వారికి వస్తువులు కొనిపెట్టటం, వాటిని సరఫరా చేయడం, భోజనం పెట్టటం, మిలిటెంట్ లను పార్టీకి అనుకూలంగా పని చేసే విధంగా చేస్తున్నారని తెలిపారు. పార్టీ తరుపున కాంట్రాక్టర్ ల వద్ద డబ్బులు వసూలు చేసి ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆనందర్‌రావు మావోయిస్టు నేతలతో పరిచయాలు కూడా ఉన్నాయని తెలిపారు. గణెళిశ్‌ను దళంలో చేర్పించే యత్నంలో భాగంగా దళం వద్దకు వెళు న్న సమయంలో వీరిని పట్టుకున్నామని తెలిపారు. ఇద్దరి వద్ద నుంచి జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రిక్ డిటోనేటర్స్, విప్లవ సాహిత్యం, మొబైల్ ఫోన్, మోటర్ సైకిల్ స్వాధీన పరుచుకున్నామని వివరించారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వర రావు, కాగజ్ నగర్ డీఎస్పీ కరుణాకర్, కాగజ్ నగర్ రూరల్ సీఐ నాగరాజు, పెంచికల్ పేట్ ఎస్ఐ విజయ్, కాగజ్ నగర్ రూరల్ ఎస్ఐ సోనియా తదితరులు పాల్గొన్నారు.

## పోటీ చేసే దమ్ముంటే ..రా

### ఓడిండానికి మేమంతా సిద్దంగా ఉన్నాం

### ఎంపి కోమటిరెడ్డికి కంచర్ల సవాల్

**నల్గొండ,ఏప్రిల్29(ప్రజా మంటలు):** నల్గొండలో పోటీ చేయి.. నిన్ను ఒడించేందుకు సిద్ధంగా ఉన్నా.. అంటూ కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దమ్ముంటే పోటీ చేస్తే బిఆర్ఎస్ బలమేంటో..కాంగ్రెస్ బలహీనత ఏంటో తెలుస్తుంద న్నారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన... కోమటి రెడ్డికి సవాల్ విసిరారు. నల్గొండ అభివృద్ధి కోసం రాజీనామా చేసి, ప్రాణత్యాగానికి సిద్ధం.. నల్గొండ నడిబొడ్డులో బహిరంగ చర్చకు రా. మర్రిగూడ బైపాస్‌లో వేయాల్సిన ఫ్లై ఓవర్‌ను చర్లపల్లిలో వేసి 32 మందిని, దుప్పలపల్లి ఫ్లై ఓవర్ వేసి 11మంది ప్రాణాలు బలిగొన్నావు. తమ్ముడి కోసం పాల్వాయి స్రవంతిని ఓడించింది నువ్వు కాదా. అంతా ఒకటే అన్నారు, ముసలి ఎడ్లు వేరుగా వచ్చారు అంటూ వ్యాఖ్యలు చేశారు. మంత్రి



జగదీష్ రెడ్డి గురించి అలీబాబా బృందం మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫ్లెక్సీలు చింపేసిన తమరు అవసరానికి బలగం అవతారం ఎత్తుతున్నారా అంటూ విరుచుకుపడ్డారు.రాహుల్ గాంధీ గురించి చెడుగా మాట్లాడితే ఖండించిన ఘనత బీఆర్ఎస్ అధినేతకే దక్కిందని కంచర్ల భూపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎండాకాలంలో జాగ్రత్తగా ఉండాలి

### ప్రజలకు వైద్యుల సూచన

**ఆదిలాబాద్,ఏప్రిల్29(ప్రజా మంటలు):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అయితే అకాల వర్షా లతో కొంత తగ్గినా మేలో ఎండలు మండిపోనున్నాయి. రానున్న రోజుల్లో పగటి ఉష్ణోగ్రతల స్థాయి పెరుగుతుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇటీవలి ఎండలకే సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భానుడి ప్రభావంతో బయటకు రావడానికే జంకుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు ఇళ్ల నుంచి బయ టికి వచ్చే పరిస్థితి లేదు. వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిని, ఓఆర్ఎస్ ద్రావకాన్ని, మజ్జి గను అధిక మోతాదులో తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేడి ఎక్కు వగా ఉంటోంది. ఎండలతో పాటు వడగాల్పుల ప్రభావం అధికంగా ఉండటంతో ఉదయం 11 గంటల తర్వాత ప్రధాన రహదారిపై ప్రజలు తిరగలేని పరిస్థితి ఉంది. భానుడి ప్రతాపానికి రహదారులపై జన సంచారం లేక నిర్మానుష్యంగా మారింది. చిన్న చిన్న పనిచేసే కార్మికులు వేడికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాలను సేవిస్తున్నారు. ఇళ్లల్లో శీతల యంత్రాలు, కూలర్ల వినియోగం విపరీతంగా పెరిగింది.

## మౌనిక మృతిపై చర్యలకు దిగిన జిహెచ్ఎంసి

### ఇద్దరిని సస్పెండ్ చేసిన అధికారులు

**హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజామంటలు):** సికింద్రాబాద్ కళాసిగూడ నాలాలో పడి మృతి చెందిన ఘటనను జీహెచ్ఎంసీ సీరియస్‌గా తీసుకుంది. ఘటనకు కారులకులైన వారిపై వేటు వేసింది. ఇద్దరు అధికారులను సస్పెండ్ చేస్తూ జీహెచ్ఎంసీ ఉత్తర్వులు జారీ చేసింది. వర్క్ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణతో పాటు బేగంపేట్ డివిజన్ అసిస్టెంట్ ఇంజినీర్ తిరుమలయ్యను సస్పెండ్ చేశారు.10 రోజుల్లోగా ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని సదరు అధికారులను ఆదేశించింది. మ్యాన్ హోల్‌లో పడి మౌనిక ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని.. ఇటువంటి ఘటనలు ఇకపై పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ వెల్లడించింది. అంతకుముందు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ తరుపున బాధిత కుటుంబానికి రూ. రెండు లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ 29న ఉదయం సికింద్రాబాద్ లోని కళాసిగూడ వద్ద ప్రమాదవ శాత్తు నాలాలో పడి మౌనిక(6) మృతి చెందింది. తెల్లవారు జామున నుంచి కళాసిగూడలో ఎడతెరపిలేకుండా కురుస్తోంది. దీంతో రోడ్లపైకి వర్షపునీరు పారుతోంది. డ్రైనేజీ పనులు జరుగుతుండటంతో మ్యాన్ హోల్ మూత తెరిచి ఉంచారు. అది గమనించని చిన్నారి నడుచుకుంటూ వెళ్తుండగా ఒక్కసారిగా అందులో పడింది. దీంతో చిన్నారి ఊపిరాడక మృతి చెందింది. కిరాణ షాప్‌కి పాల పాకెట్ కోసం వెళ్లగా..ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.

# వీరభద్ర స్వామి దేవస్థానములో 'స్కానర్ సదుపాయం'

**భీమదేవరపల్లి ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** కొత్తకొండ యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఆధ్వర్యంలో కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ఈఓ పి. కిషన్ రావు అనుమతితో యూనియన్ బ్యాంక్ మేనేజర్ సిబ్బంది శనివారం కొత్తకొండ దేవస్థానములో ఆలయ బ్యాంకు అకౌంటు స్కానర్ ను దేవాలయంలో భక్తుల సౌకర్యార్థమై అందజేశారు. భక్తులు తమ విరాళాలు స్కాన్ చేసి వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి కానుకలు, మొక్కు బడులు, శాస్త్ర పూజలు, విరాళాలు చెల్లించుటకు సౌకర్యంగా భక్తులకు అనుసంధానంగా ఆలయము లోపల ఏర్పాటు చేసినట్లు ఈఓ కిషన్ రావు తెలిపారు.




## హైదరాబాదులో మే 7న "తెలంగాణ భరోసా బహిరంగ సభ" పోస్టర్ ఆవిష్కరణ

**జగిత్యాల ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో శనివారం హైదరాబాద్ లో మే 7న జరగబోయే బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ భరోసా భారీ బహిరంగ సభ పోస్టర్ ను బహుజన సమాజ్వాది పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా




బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, జిల్లా ఇన్చార్జిలు మద్దెల నారాయణ మాట్లాడుతూ.... హైదరాబాదులో జరగబోయే బహిరంగ సభకు జాతీయ బహుజన్ సమాజ్ పార్టీ ఐరన్ లేడీ కుమారి మాయావతి మే 7 వ తేదీన ముఖ్యఅతిథిగా వస్తున్న సందర్భంగా జిల్లాలోని బహుజన సమాజాన్ని పార్టీ నాయకులు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ భరోసా భారీబహిరంగ సభ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి. జిల్లా ఇన్చార్జి చిర్ర శంకర్, నియోజకవర్గ ఇన్చార్జులు నక్క విజయ్ కుమార్, నక్క గంగాధర్, గుడిసెల ప్రవీణ్, కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్, బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ కుమార్, తిరుపతి, బత్తుల లక్ష్మణ్ సలీం, రాజు, చంద్రశేఖర్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ పార్టీల బలోపేతం

**వేలేరు ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్, మహజన సోషలిస్టు పార్టీలను బలోపేతం చేస్తున్నట్లు ఆపార్టీ జిల్లా ఇంఛార్జి మంద రాజు మాదిగ తెలిపారు. శనివారం వేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...(మిషన్ 50 డేస్) 50 రోజులు పల్లె పల్లెకు



కార్యక్రమంలో భాగంగా ప్రతి పల్లెకు వెళ్లి ఎమ్మార్పీఎస్ కమీటీలను వేసి, పార్టీ బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. 29 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమ ప్రస్థానంలో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు మోసం చేసిన విషయాన్ని గుర్తుపెట్టుకొవాలని మాదిగలను కోరారు. ఇక నుండి మాదిగ, మాదిగ ఉపకులాలను చైతన్యపరిచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన, రాజ్యాధికారం దిశగా ఉద్యమం చేస్తామని తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమీటీలను నియమించినట్లు తెలిపారు. గుండ్ల సాగర్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా టేకుల శివ, ఎంఎస్పీ అధ్యక్షుడు గా టేకుల రవి, వేలేరు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా గొర్రె నవీన్ లను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్, వేలేరు మండల ఇంఛార్జిలు బొడ్డు శాంతిసాగర్, కనకం రాజయ్య, ఎంఎస్పీ వేలేరు మండల కన్వీనర్ రామంచ యేసు, ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్ మండల కో కన్వీనర్ కొట్టె కళ్యాణ్, ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్ గ్రామశాఖ అధ్యక్షుడు చిలుక రాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ న్యాయ సలహా కేంద్రమ్ ప్రారంభం

**ధర్మపురి ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** రైతు వేదిక (నర్సయ్యపల్లె) నందు వివిధ వ్యవసాయ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో జిల్ల లీగల్ సర్వీసెస్ జగిత్యాల వారి ఉత్తర్వుల మేరకు ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్ ప్రసాద్ వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ప్రారంభించారు. వారు వివిద చట్టాలపైన



రైతులకి అవగాహనా కల్పిస్తూ న్యాయ సేవాధికార సంస్థ ఎప్పుడు అందుబాటులో ఉంటున్నది అని ఎవరికి ఇలాంటి న్యాయ పరమైన సలహాలు సూచనలు మరియు ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈ సంస్థ ద్వారా న్యాయ సేవలు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ, న్యాయవాదులు అప్పల నిరంజన్, రౌతు రాజేష్, రామడుగు రాజేష్, సంబరాజుల కార్తీక్, జాజల రమేష్, జిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఎల్లల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, మున్సిపల్ చైర్మన్ సంగి సతెమ్మ, గడ్డం మహిపల్ రెడ్డి మండల రైతుబందు సమితి కో ఆర్డినేటర్ సౌళ్ళ భీమయ్య, నర్సయ్యపల్లె గ్రామ సర్పంచ్ నేరెళ్ల లావణ్య తిరుపతి, ధర్మపురి గ్రామ రైతుబందు కో ఆర్డినేటర్ వోడ్నల మల్లెషం, వ్యవసాయ అధికారులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రత్న తండాకు వెంటనే బీటీ రోడ్ నిర్మాణం చేపట్టాలి

● మౌలిక వసతులు కల్పించాలి

**నర్మేట్ట ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** మండలంలోని ఇప్పలగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రత్న తండాలో సేవాలాల్ నర్మేట్ట మండల అధ్యక్షుడు ధారావత్ రమేష్ కమిటీ సభ్యులతో సందర్శించి రత్న తండాలో ఉన్న



సమస్యలను పరిశీలించి తండ వాసులతో సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో తమ తండా సమస్యలు పరిష్కారం కోసం అందరూ ఏకమై మాట్లాడుతూ సమస్యలు తెలియజేశారు. ప్రధానంగా మా ఊరి సర్పంచ్ తండా అభివృద్ధి విషయంలో తండాలో నెలకొన్న సమస్యలపై పలుమార్లు సమస్యలు చెప్పుకున్న పట్టించుకోవడం లేదు మాకు కనీస మౌలిక వసతులు లేని పరిస్థితిలో ఉన్న స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు అదేవిధంగా నర్మెట్ట నుండి రత్న తండాకు వచ్చే మట్టి రోడ్డు దాదాపుగా రెండు కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఈ మట్టి రోడ్డుకు సరైన మరమతులు లేని కారణంగా గుంతలు ఏర్పడి ప్రమాదాలకు గురవుతున్నాము. వర్షాకాలంలో గుంతలో నీరు నిల్వ ఉండి బుర్దమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాము. తండాలలో ఎవరికైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే అత్యంత అవసరం వైద్య నిమిత్తం తీసుకెళ్లాలంటే తండాకు 108 వాహనం రాలేని పరిస్థితిలో ఉంది ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి కాపాడే లేని పరిస్థితిలో ఉన్నాము. రోడ్డు సరిగా లేనందున తండాలకు స్కూల్ బస్సులు కనీసం ప్రైవేటు వాహనాలు కూడా రాలేకపోతున్నాయి వాహనాల కోసం బస్సు కోసం విద్యార్థులందరూ నర్మేట్ట వరకు రెండు కిలోమీటర్ల వరకు నడుచుకుంటూ వెళ్తూ ఇబ్బందులకు గురవుతున్నాము ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు ప్రజా



ప్రతినిధులు వచ్చి తండాకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని చెప్పి గెలిచాక తండాకు రావట్లేదు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తండాల్లో అంతర్గత కొన్ని వీధులలో సిమెంటు రోడ్డు లేని కారణంగా బహిరంగ ప్రదేశంలో నీరు నిల్వ ఉండటంవల్ల వ్యాధులు ప్రబలిస్తూ డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలకు గురవుతున్నామని తండా ప్రజలు సేవలాల్ సేన కమిటీకి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ సమస్యల పైన సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, స్పందించి గు చొరవ తీసుకొని మౌలిక వసతులు కల్పించి వెంటనే తండాలకు బీటీ రోడ్డు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని సేవాలాల్ సేన నర్మెట కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. ఈ సమావేశంలో జనగాం జిల్లా సేవాలాల్ సేన ఉపాధ్యక్షుడు మహేందర్ నర్మట మండలం ఉపాధ్యక్షుడు సుమన్ బిక్షపతి సేవాలాల్, సేన అధికార ప్రతినిధి మల్కపేట గ్రామ అధ్యక్షుడు సురేష్, బిజెపి రాజు, సేవాలాల్ నాయకుడు అరుణ్, ప్రవీణ్, కిషోర్, అశోక్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ నియామకం చేపట్టాలి

● ఎం.ఎల్.సి. అలుగుబెల్లి నర్సిరెడ్డి

**జనగామ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను వేసవిలోనే నిర్వహించాలని, పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ నియామకం చేపట్టాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులు, బదిలీలు నిర్వహించడం ద్వారా విద్యలో నాణ్యత పెరుగుతుందని, మరింత ఉత్సహంగా పనిచేస్తారని, ఇది ఆర్థికంతో ముడిపడిన సమస్యగా చూడరాదని అన్నారు. పాఠశాలల్లో పారిశుధ్యం ఇబ్బందిగా మారిందని మెరుగుపడాలంటే తప్పనిసరిగా సర్వీస్ పర్సన్స్ నియామకము చేపట్టాలని, మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలల భౌతిక వనరులు మెరుగుపడుతున్నందున వాటి నిర్వహణ పచ్చదనం, పారిశుధ్యం కొరకు తాత్కాలికంగా గ్రామ పంచాయతీ ఉద్యోగులను ఉపయోగించడం వల్ల పెద్దగా ప్రయోజనం లేదని, ప్రతి పాఠశాలలోసర్వీస్ పర్సన్స్ నియామకం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలు, పదోన్నతుల విషయంలో కోర్ట్ లో ఉన్న కేసుల విషయంలో ప్రభుత్వం చొరవ చూపాలని, అధికారులు సాధ్యమైన అన్ని



అవకాశాలను పరిశీలించి ఈ వేసవిలోనే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. చంద్రశేఖర్ రావు, ఆకుల శ్రీనివాస రావు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, కనకయ్య, మహేష్, ఉప్పలయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో న్యాయ సలహా కేంద్రాన్నిఏర్పాటు చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురాం, జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ స్వాతి రెడ్డి

**హుస్నాబాద్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ రైతు వేదిక కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురాం, జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ స్వాతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి రైతులు ఘన స్వాగతం పలికారు. ఇద్దరు జడ్జ్ లు రైతు వేదిక ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ స్వాతి రెడ్డి మాట్లాడుతూ.... రైతులకు సంబంధించిన అనేక చట్టాలు ఉన్నాయని, కానీ అవి ఎక్కడుంటాయి. వాటిని ఎలా అమలుపరచుకోవాలి. కష్టం వస్తే ఎవరిని సంప్రదించాలి. చదువు రాకపోతే ఎలా దరఖాస్తు చేసుకోవాలన్న సహాయాన్ని రైతులకు అందించడానికే వ్యవసాయ న్యాయ సలహా కేంద్రం ఉంటుందన్నారు. ఈ సలహా కేంద్రంలో ఏర్పాటు చేసిన న్యాయ సేవా వాలంటీర్ కల్తీ విత్తనాలు, దళారుల నుండి మోసపోవడం లాంటి ఎటువంటి సమస్యలకైనా సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందని,దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురాం మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లాలో వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని,అందులో భాగంగా హుస్నాబాద్ లో న్యాయ సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేసి దానికి న్యాయ సేవ వాలంటీర్ గా రాజ్ కుమార్ ను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్




సివిల్ జడ్జి శివరంజని, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిత్త రవీందర్. అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ కన్నోజు రామకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏసిపి వాసాల సతీష్, అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ మహేష్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ భాషవేణి రాజయ్య, అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**మల్యాల ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** మల్యాల నుండి తాటిపల్లి వరకు తారురోడ్డు పునర్నిర్మాణం పనులు దాదాపు అంచనా విలువ 2 కోట్ల 48 లక్షల రూపాయల పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పల్లెల అభివృద్ధే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. పల్లెల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ పథకంతో మంచినీటిని అందిస్తున్నామని అందని గ్రామాలకు త్వరలో అందిస్తామని అన్నారు. పల్లెలు పచ్చదనంతో ఉండేందుకు హరితహారం కార్యక్రమం, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగింది. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లో పూడిక తీపించడం జరిగింది. నూతనంగా ఏర్పడిన గ్రామాలకు గ్రామ పంచాయితీ భవనాలను మంజూరు చేయించడం జరిగింది. కుల సంఘ భవనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. రైతు వేదికలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. స్మశాన వాటికలను నిర్మాణం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిట్టపల్లి విమల సుదర్శన్, జెడ్పిటిసి కొండపలకల



రామ్మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, ఫాక్స్ చైర్మన్ రామలింగారెడ్డి. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి,బట్టు విజయ్, ఆసం శివ కుమార్, జున్ను సురేందర్ కొంక నరసయ్య, తాటిపాముల రాజేందర్, ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ కుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కొన్నెలో పురాతన రాగి కడియం లభ్యం

ఔత్సాహిక పురావస్తు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి

**జనగామ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** దశాబ్ద కాలంగా గజగిరిగుట్ట (కొన్నే గ్రామం, బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా) ను పరిశోధిస్తూ వస్తున్న



పురావస్తు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి శనివారం ఒక పురాతన రాగి కడియంను సేకరించారు. ఇక్కడి పాటిగడ్డపై సుమారుగా 5 అడుగుల లోతులో రాగితో తయారుచేసిన ఆభరణం లభించింది. వేల ఏళ్ళుగా మట్టి పొరల్లో ఉండడం వల్ల రాగి కడియంపై ఆకుపచ్చ రంగు పూత ఏర్పడింది. 22 సెంటీమీటర్లు అనగా 9 ఇంచుల పొడవు ఉంది. 66 గ్రాముల 850 మిల్లీ గ్రాముల బరువు ఉంది. చుట్టుకొలత 1.5 సెంటీమీటర్లు ఉంది. పురావస్తు శాఖ అధికారులు త్రవ్వకాలు జరిపితే విలువైన చారిత్రక ఆధారాలు లభిస్తాయని పరిశోధకుడు రత్నాకర్ రెడ్డి తెలియజేశారు.

## ఎస్సీ, ఎస్టీ కేసు ఫిర్యాదు

వివరణ చేపట్టిన డిఎస్పి రవీందర్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలం ఏర్దండి గ్రామంలో 24 తేదీన సోమవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో నీరటి రఘు మరియు అతని స్నేహితుడు చిలుకూరి రాజేందర్ మద్యం సేవించడానికి ఏర్దండి గ్రామ శివారులోని మల్లన్న గుట్టకు వెళ్ళినారు. అక్కడ మద్యం సేవించగా జరిగిన ఘలాటాలో ఎస్సీ, మాల కులానికి చెందిన నీరటి రఘు పై మున్నూరు కాపు




కులానికి చెందిన చిలుకూరు రాజేందర్ దాడి చేయగా నీరటి రఘు కు గాయమైనది. అంతేగాక నీరటి రఘును కులం పేరుతో దూషించడంతో నీరటి రఘు ఫిర్యాదు మేరకు రాజేందర్ పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగింది. ఆ కేసులో విచారణ నిమిత్తం శనివారం డిఎస్పి మెట్టుపల్లి రవీంద్ర రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రత్యక్ష సాక్షులను విచారించడమైనది. ఎస్.ఐ. ఉమాసాగర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణా రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలుగు సాహితీ సమాఖ్య సంయుక్తంగా కవన కిరణాలు మూడవ కవితా సంకలన ఆవిష్కరణ సందర్భంగా సంపుటిలో భాగస్వామ్యం అయినందుగాను జనగామ కవి చాపల మహేందర్ ని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ డాక్టర్ నందిని సిద్ధారెడ్డి, టీవీ, సినీ నటుడు సాహిత్య ప్రకాష్ చే ఘన సత్కారం.

## అలరించిన వసంత కవి సమ్మేళనం

**కోరుట్ల టౌన్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణం లోని సినారె కళా భవనంలో శుక్రవారం వారం సాయంత్రం వసంత కవి సమ్మేళనం భారతీ సాహిత్య సమితి ఉపాధ్యక్షులు రాజగంగారం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమితి



ప్రధాన కార్యదర్శి బట్టు హరి కృష్ణ మాట్లాడుతూ నాడు అందె వేంకటరాజం స్థాపించిన భారతీ సాహిత్య సమితి అంచలంచెలుగా ఎదుగుతూ సి. నారాయణ రెడ్డి ఎంపీ నిధులతో సినారే కళా భవనాన్ని నిర్మించామన్నారు. ఎందరో కవులు ఈ వేదిక నుండే తమ కవితా గానాన్ని వినిపించారన్నారు. అందె వెంకటరాజం ఎప్పుడైతే వసంత కవి సమ్మేళనం అని పేరు పెట్టాడో అప్పటి నుండి కవితా ఝరి ప్రవహిస్తూనే ఉంటుందన్నారు. తర్వాత కవులు రచించి గానం చేసిన కవితలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో సమితి కోశాధికారి అందె రాజేంద్ర, కవులు తత్వాది కృష్ణశర్మ, రాజోజు భూమేశ్వర్, చెన్న విశ్వనాథం, మాణిక్యం, పవన్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ నేడు 100వ ఎపిసోడ్

**సికింద్రాబాద్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** 75 ఏండ్ల స్వతంత్ర భారత దేశ చరిత్రలో ప్రధాన మంత్రులు ఏటా ఒకటి, రెండుసార్లు మాత్రమే ఆకాశవాణి, దూరదర్శన్ ల ద్వారా ప్రసంగాలు చేసేవారని, కాని ఒక దశాబ్దకాలంగా రేడియో ద్వారా ప్రతినెలా చివరి ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన మనసులోని మాటను మన్ కీ బాత్ లో ప్రజలతో పంచుకోవడం గొప్ప విషయమని సికింద్రాబాద్ బీజేపీ నాయకుడు పొట్లకాయల వెంకటేశ్వర్ ముది రాజ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో




మాట్లాడుతూ..ఈనెల 30 ఆదివారం నాటి కార్యక్రమంతో మన్ కీ బాత్ 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుం టుదన్నారు. దేశ పునర్నిర్మాణంలో, అభివృద్ధిలో ప్రజలు ఎలా భాగస్వాములు కావాలో ఉద్బోధిస్తున్న మన్ కీ బాత్ ఎంతో ప్రత్యేకమైనదన్నారు. ప్రధాని తనమాటను ప్రజల మాటగా కాకుండా, ప్రజల మాటనే తన మాటగా మలచుకొని జన్ కీ బాత్ నే మన్ కీ బాత్ గా మార్చారని అన్నారు. మోడీ నాయకత్వంలోని బీజేపీ సర్కార్ మరోసారి కేంద్రంలో అధికారంలోకి రానుందన్నారు.

## తెలంగాణ భరోసా సభ విజయవంతం చేయండి

**హుస్నాబాద్ 29 ఏప్రిల్ (ప్రజామంటలు):** మే 7 వ తేదీన సరూర్నగర్ స్టేడియంలో తెలంగాణ భరోసా సభ జరిగే భారీ బహిరంగ సభ కోసం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో గోడపత్రిక కరపత్రాలు హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వచ్చిన జిల్లా



కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జి ఎలగందుల శంకర్ మాట్లాడుతూ బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహించి కుమారి మాయావతి తెలంగాణ ప్రజలకు రైతులు నిరుద్యోగులు విద్యార్థులు మహిళలకు భరోసా ఇవ్వడానికి విచ్చేస్తున్నదని చెప్పడమైనది కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మహిళా కన్వీనర్ పులి నీరజ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తొందుర్ సాయి తేజ, కార్యదర్శి కలకోటి వెంకన్న మండల అధ్యక్షులు హుస్నాబాద్ దుంద్ర రాంబాబు, సైదాపూర్ జేరిపోతుల రాజు, చిగురుమామిడి చిట్టల సతీష్, అక్కన్నపేట పొడిసెట్టి అరవింద్, గడిపే బిక్షపతి, రాయి కుంట మహేష్ పాల్గొన్నారు.

## డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి ఆధ్వర్యంలో ఈనెల 30న ఎంసెట్, నీట్ ఫ్రీ మోడల్ ఎగ్జామ్

**జనగామ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ఆధ్వర్యంలో ఈనెల 30న ఎంసెట్ మరియు నీట్ కు సంబంధించిన ఫ్రీ మోడల్ ఎగ్జామ్ ని నిర్వహిస్తారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నెహ్రూ పార్క్ దగ్గర ఉన్న ఏబీవీ జూనియర్ కళాశాలలో ఫ్రీ ఎంసెట్, నీట్ కు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులారా విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి తెలిపారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకై 23 సంవత్సరాల ఆర్మీలో డాక్టర్ గా అనుభవం ఉన్న వ్యక్తి ప్రస్తుతం డాక్టర్ గా జనగామలో సేవలందిస్తూ ఇద్దరి కుమార్తెలను డాక్టర్ చదివిస్తున్న కల్నల్ మాచర్ల బిక్షపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.



## జనగామ వెంకన్నకుంటలో గ్రాడ్యుయేషన్ డే

**జనగామ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** జనగామ వెంకన్నకుంటలోని కమ్యునిటి హాల్ లో అంగనవాడి సెంటర్లు (గుండ్లగడ్డ, వెంకన్నకుంట) గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పూర్ణిమ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా 17వ కౌన్సిలర్ జక్కుల అనిత పాల్గొని ప్రసంగిస్తూ



3 సం. నిండిన పిల్లలను అంగన్వాడీ సెంటర్లో టీచర్లు విద్యతో పాటు ఆటపాటలు నేర్పించడం గర్వించదగ్గ విషయం అని అంగన్వాడి సెంటర్లను ప్రతి ఒక్కరు వినియోగించుకొని టీచర్లకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎం. చంద్రకళ, ఎం. లక్ష్మి, బి. స్వరూపరాణి. వి. శ్రీవాణి జి. స్వరూపరాణి, ఎం. భాగ్యమ్మ, ఆయాలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే సతీష్ కుమార్

**చిగురుమామిడి ఏప్రిల్ 29 ( ప్రజామంటలు):** లంబాడి పల్లె గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మంద ఆగయ్య మరణించగా స్థానిక బిఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కు తెలుపగ, చిగురుమామిడి మండల అధ్యక్షులు మామిడి అంజయ్యతో వారి కుటుంబంనికి దహన ఖర్చుల కొరకు



ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు గ్రామ శాఖ అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య నాయకులు నాగేల్లి రాజిరెడ్డి, సందబోయిన శ్రీనివాస్, బండారుపల్లి రమేష్, బొట్ల రమేష్, గడ్డం ఆంజనేయులు, మంద లక్ష్మణ్, సంతబోయిన రాజు, మంద కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

● ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

**హుజురాబాద్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయి, వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా దించుకోక ఇబ్బందులు పడుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకునే పాపాన పోలేదని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం హుజూరాబాద్ కెసి క్యాంపు లోని ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకోకపోవడం వల్ల రోజులకు తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధర కన్న తక్కువ ధరకు 1600 రూపాయలకే రైతులు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఒక వైపు వర్షాలు పడి రైతులు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వాధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వారిని పరామర్శించడం లేదని వారికి విందులు వినోదాలే సరిపోతున్నాయని అన్నారు. మంత్రులు బాధ్యతారహితంగా ప్రవర్తిస్తుంటే ప్రతిపక్షాలకు చెందిన నాయకులు ప్రజల తరఫున మాట్లాడితే వారిపై విరుచుకుపడుతున్నారని అన్నారు. వెంటనే సంబంధిత మంత్రులు స్పందించి వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించే ఏర్పాటు చేయాలని అప్పుడే రైతుల కళ్ళల్లో ఆనందం ఉంటుందని అన్నారు. నిర్లక్ష్యం వహించడం వల్ల రైతుల కుటుంబాల్లో విషాదం నిండి ఉందని అన్నారు. పేపర్లలో టీవీలలో ప్రజా సమస్యలపై ప్రచురించిన ప్రసారమైన ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. మానేరు నదిపై ఉన్న వాగుపై అధికార పార్టీ చెందిన నాయకులు కన్ను వేసి టెండర్ల ద్వారా దక్కించుకున్నారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని కొన్ని పోలీస్ స్టేషన్లో ఇసుక కాంట్రాక్టర్లకు తొత్తులుగా మారాయని అన్నారు. ముఖ్యంగా హుజురాబాద్ డివిజన్లోని వీణవంక పోలీస్ స్టేషన్లో పోలీసులు దోపిడీ చేస్తున్నారని అధికార పార్టీకి కొమ్ము కాస్తూ బానిసలుగా మారారని ఆరోపించారు. ఇసుక కాంట్రాక్టర్లు మామూళ్లకు తలవంచి పనిచేస్తున్నారని అన్నారు. కరీంనగర్ సిపి నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేసే పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ విషయంపై తర్వాత ఆధారాలున్నాయని వాటిని బయట పెడతానని అన్నారు. ప్రజలను చైతన్యపరిచి త్వరలో కార్యాచరణ రూపొందిస్తానని ఆయన స్పష్టం చేశారు. దళిత బంధు పథకం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల నుండి కొంతమంది



డబ్బులు తీసుకుంటున్నారని సాక్షాత్తు సీఎం చెప్పడం జరిగిందని వారి పేర్లు బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు లబ్ధిదారులకు తిరిగి వారి నుండి డబ్బులు ఇప్పించాలని అన్నారు. అధికార పార్టీ చేస్తున్న అరాచక చర్యలపై మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేస్తానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జూపాక సింగిల్ విండో బ్యాంక్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు గంగిశెట్టి రాజు విజయేందర్ రెడ్డి, కరుణాకర్, మహేందర్ రెడ్డి, మండల సాయిబాబా, మాసాడి ముత్యంరావు, నల్ల సుమన్, సారయ్య, ఎల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి మండల పద్మశాలి నూతన కమిటీ ఎన్నిక

**ఎల్కతుర్తి ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆదేశానుసారంగా 33 జిల్లాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమము అదే విధంగా వివిధ మండల కమిటీలు జిల్లా కమిటీల నిర్మాణ లో భాగంగా హనుమకొండ జిల్లా పరిధిలోని ఎల్కతుర్తి మండలము నూతన కార్యవర్గ ము ఎన్నికలో భాగంగా సర్వసభ్య సమావేశము దామర గ్రామంలో పద్మశాలి భవన్లో శ్రీ గాజుల సుధాకర్ గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించబడినది ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా మరియు ఎన్నికల పరిశీలకులుగా డాక్టర్ చందా మల్లయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాసికంటి రాజేంద్ర ప్రసాద్, హనుమకొండ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గుండేటి సతీష్ హాజరైనారు. అదేవిధంగా వివిధ గ్రామాల్లోని ముఖ్య సభ్యులు హాజరై ఈ క్రింది కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. జిల్లా కార్యదర్శిగా సూరారం గ్రామానికి చెందిన వేముల సమ్మయ్య ను ఏకగ్రీవంగా పెనుకోవడం జరిగింది అలాగే ఎల్కతుర్తి మండల అధ్యక్షులుగా వేముల రవీందర్ (రవితేజ) మండల ప్రధాన కార్యదర్శిగా అల్లి శ్రీహరి ఉపాధ్యక్షులుగా సుంకన్న పెల్లి రవీందర్ చిదురాల శ్రీనివాస్ సహాయ కార్యదర్శిగా దాసరి రాజేందర్ చిదురాల వెంకటేష్ మండల యువజన సంఘం అధ్యక్షుడు గుండేటి సతీష్ అధ్యక్షతన కమిటీ వేయగా మండల యువజన సంఘం కార్యదర్శిగా స్వర్గం అనిల్ కుమార్ కార్యవర్గ సభ్యులుగా చిదురాల మహేష్, గబ్బేటి శ్రీనివాస్, గాజుల రాజేష్, స్వర్గం రంజిత్, చిదురాల ఉపేందర్, స్వర్గం వేణు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అనంతరం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి



సంఘం సభ్యత్వ నమోదు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద మల్లయ్య మాట్లాడుతూ.... పద్మశాలీలందరూ సంఘటితంగా ఉండి ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకుంటూ సంఘం అభివృద్ధి కోసం పాటుపడాలని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించబడిన సంఘానికి ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంజి శ్రీశైలం గబ్బటి రమేష్, బితి కేశవులు, గబటి రవీందర్, స్వర్గం సతీష్, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులకు రాజ్యాధికారం వస్తేనే బతుకులు మారుతాయ

● ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, సీనియర్ జర్నలిస్టు కాయితి శంకర్

● అధ్యక్షుడు గాలిగాని రాజు

**మస్కట్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు బ్యూరో):** బహునులకు రాజ్యాధికారం వస్తేనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, అగ్రవర్ణాల పేదల బతుకులు మారుతాయని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సీనియర్ జర్నలిస్టు కాయితి శంకర్ అన్నారు. అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ మస్కట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలకు రాయికల్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కాయితి శంకర్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు గాలి గాని రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కాయితి శంకర్,గాలిగాని రాజు లు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికులు ఇక్కడ చాలా మంది ఏజెంట్ల మోసానికి గురై పనిలేక ఇంటికి వెళ్ళడానికి డబ్బులు లేక దుర్భర జీవితం అనుభవిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదని అన్నారు. కార్మిక చట్టాలు సరిగా అమలు కావడం లేదని గల్ఫ్ కార్మికుల పట్ల ప్రభుత్వాలు సరైన శ్రద్ధ చూపడం లేదన్నారు. మరణించినవారి మృతదేహాలను స్వదేశానికి రప్పించేందుకు ఎన్నోకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం అమలై 73సంవత్సరాలు గడుస్తున్నా నేటికి రాజ్యాంగ ఫలాలు బడుగులకు అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. జనాభా ప్రకారం బీసీలకు రాజ్యాధికారం లో 50శాతం కేటాయించాలన్నారు. 5 శాతం ఉన్న ప్రజలు 50 శాతం బి.సి లను గత 75 సంవత్సరాలు గా వారి రావలసిన వాటాను అక్రమంగా అనుభవిస్తున్నారని రాబోయే రోజుల్లో అవి చెల్లబోవని హెచ్చరించారు బడుగులంతా చైతన్యం కావాలని ఓటుహక్కును ఎవరూ అమ్ముకోవద్దని , హక్కుల ను సాధించుకోవాలే కాని బానిసల్లా అడుక్కోవద్దని అలాగే భారత



రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కార్యక్రమానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు .కొందరు రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని అలాంటి వాటిని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజలు అంతా ఏకమై తిప్పికొట్టాలని పూలే, అంబేద్కర్ కలలు కన్న బహుజన రాజ్య స్థాపన కోసం అందరూ ఏకం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి ఉపాధ్యక్షుడు మెడపట్ల లక్ష్మిరాజం, కార్యదర్శి సుంకపాక భూమేష్, టి.డి.పి ఎన్నారై ప్రెసిడెంట్ డా. ఇమామ్, డా. విద్యానంద్ వైద్య, డా. మోహిత్, అసిష్, మహిళా అధ్యక్షురాలు బోనగిరి అంజలి రెడ్డి, పుడారి రంజిత్,నీరటి అశోక్, కంఠం అశోక్, ధనలక్ష్మి, రమాదేవి, సాయిరాజ్, దీప్తి జాబేర్ పాషా, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగనవాడీలో ఇసిసిఇ

**తరిగొప్పుల ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని ప్రైమరి పాఠశాలలో అంగనవాడీ లో ఇసిసిఇ నిర్వహించారు. ఈ కార్యక్రమం అంగనవాడీ సూపర్ వైజర్ వసంత ఆధ్వర్యంలో తరిగొప్పుల కార్యదర్శి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్న పిల్లల మానసికంగా అభివృద్ధి చెందడానికి ఆటలు పాటల గురించి అవగాహన కల్పించేందుకు అంగనవాడీ సెంటర్ లను ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు సంతోష, అంజమ్మ, గంగ, శారద, ఉమ, సౌందర్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయాలకతీతంగా ఏబీవీ ఫౌండేషన్ శిక్షణ

### అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్ ఏప్రిల్ 29 ( ప్రజామంటలు):** రాజకీయాలకతీతంగా దివంగత నేత అటల్ బీహారీ వాజ్ పేయి ఫౌండేషన్ (ఏబీవీ) ఆధ్వర్యంలో మహిళలకు పలు విభాగాల్లో శిక్షణ ఇచ్చి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం అభినందనీయమని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. శనివారం మధురానగర్ రాఘవ గార్డెన్ లో జరిగిన మేకల కీర్తి హర్షకిరణ్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్ మెంట్ లో టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం రంగాల్లో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న 1200 మంది మహిళలకు కేంద్రమంత్రి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఓ వైపు



ఇంట్లో పనులు చేస్తూనే, తాము కూడ భర్తలకు ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉండేందుకు తమకు నచ్చిన విభాగాల్లో శిక్షణ పొంది, స్వయం ఉపాధి పొందడం గొప్ప విషయమన్నారు. మహిళలకు గత కొంత కాలంగా శిక్షణ ఇస్తూ, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న మేకల కీర్తి హర్షకిరన్ ను మంత్రి ఈసందర్బంగా అభినందించారు. అర్హులైన వారందరికీ తప్పకుండా బ్యాంకుల ద్వారా రుణ సాయం అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి కావ్య కిషన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, సెంట్రల్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, నాయకులు రాచమల్ల కృష్ణమూర్తి, ఆదం విజయ్ కుమార్, కనకట్ల హరి, ప్రకాష్ గౌడ్, కన్నా బిరామ్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు హనుమంతు, శిక్షణ పొందిన 1200 మంది మహిళలు పాల్గొన్నారు.

## మేడే రోజున ప్రతి గ్రామాన జెండాలు ఎగురవేయాలి

### సీపీఐ, బికెఎంయు నేత మంగళంపల్లి జనార్ధన్

**జనగామ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** మేడే ప్రతి గ్రామాన జెండాలు ఎగురవేయాలని సీపీఐ, బికెఎంయు నేత మంగళంపల్లి జనార్ధన్ పిలుపునిచ్చారు. జనగామ జిల్లా కేంద్రంలో శనివారం జనార్ధన్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వకార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన అన్నారు. కేంద్ర బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పోరాడి సాధించుకున్న 42 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా ఏర్పాటు చేసి 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ యూనియన్ హక్కులను చెప్పు చేతిలోకి తీసుకుని బడా పారిశ్రామిక విధానాన్ని అమలు చేయాలని కార్మికుల సమస్యలను సవాళ్ళను అధిగమించి పరిశ్రమలు పెట్టడానికి సిద్ధమైన అంబానీ ఆదాయానికి దోచి పెట్టడానికి మోడీ ప్రయనిటీసుతున్నాడని విమర్శించారు. అందుకే కార్మికులను చైతన్యం చేసి కార్మిలను రాబోయే రోజుల్లో ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హామాలి జాతీయ ఉపాధి హామీ కార్మికులు వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.




## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర, శ్రీ సీతా రామచంద్ర స్వామి ప్రతిష్ఠా మహోత్సవం

**జనగామ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** జనగామలోని వైశ్య భవన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించుకున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర, శ్రీ సీతా రామచంద్ర స్వామి ప్రతిష్ఠా మహోత్సవ సందర్భంగా మూడవ రోజున గణపతి పూజ, స్వస్తి వాచనం, పంచగవ్య ప్రాశన, రక్షా బంధనము, ఋత్విగ్వరణము, మృత్సంగ్రహనము, అంకురార్పణము, అర్ని మథనం, అగ్ని ప్రతిష్ట, ద్వార తోరణ ధ్వజ కుంభ స్థాపనలు, చతుషష్ట్యుపచారములు, వేదేతిహస పురాణ పారాయణములు, మూల మంత్ర హవనములు, జలాధివాసము, ఆధివాస హెూమములు వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో జనగామ ప్రముఖ సిద్ధాంతి సంపత్కుమార కృష్ణమాచార్య , జనగామ ప్రముఖ వేద పురోహితులు అప్పయ్యశాస్త్రి జనగామలోని వేద పండితులు పురోహితులు ఆధ్వర్యంలో జనగామలోని పెద్ద మొత్తంలో వైశ్య కుటుంబాలు పాల్గొని నిర్వహించారు.ఈ కార్యక్రమం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ బాధ్యులు మాట్లాడుతూ వాసవీ కన్యాపరమేశ్వరి జయంతిని పురస్కరించుకొని 101 గోత్ర నామాలతో ఏర్పాటు చేసిన గుండాలతో 404 జంటలతో కన్యకా పరమేశ్వరీ యజ్ఞం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొని యజ్ఞం ను దిగ్విజయ పర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, కార్యదర్శి బుద్ధ రమేష్,కోశాధికారి రామిని రాజేశ్వర్ తో పాటు జైన రమేష్ , పుల్లూరి శ్రీనివాస్, తడకమల్ల నరసింహరావు, బిజ్జల నవీన్ యంసాని శ్రీనివాస్,కొకల మల్లేశం, జనగామలోని పురప్రముఖులు పెద్దలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే విద్యార్థులు అన్ని రకాలుగా మెరుగు

**జనగామ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** జనగామ మండల కేంద్రంలోని గానుగుపహాడ్ గ్రామం అంగన్వాడి సెకండ్ సెంటర్లో ఐసిడిఎస్ పిడి సిడిపిఓ అధికారులు ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారంతోనే విద్యార్థుల మెరుగైన ఆరోగ్యం అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎండి నజీమ్ ఉన్నిసా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిడ్డ శారీరకంగా, మానసికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతూ స్కూలుకు సంసిద్ధులు అవుతారన్నారు. పిల్లలకు విద్యతో పాటు ఆటపాట సంస్కృతిక కార్యక్రమాల్లో కూడా అన్ని రకాలుగా ఎదిగినప్పుడే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటారని, అందుకోసం పౌష్టికాహారము అంగన్వాడి సెంటర్ ద్వారా పిల్లలకి అందిస్తున్నామని గుర్తు చేశారు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లలని ఆ రకంగా అలవాటు చేయాలని గుర్తు చేశారు. 0 -5 సంవత్సరంలో వరకు ప్రతి నెల బిడ్డ పెరుగుదల వయసుకు తగ్గ బరువు, బరువు తగ్గ ఎత్తు, వయసుకు తగ్గ ఎత్తు చూడడం వల్ల వాళ్ళ ఆరోగ్య పరిస్థితులను గమనించి అవసరమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే పౌష్టిక ఆహారాన్ని వినియోగించుకోవాలని పౌష్టిక లోపంతో కూడిన విద్యార్థులకు బలమైన ఆహారాన్ని అందిస్తే కుస్తీపడకుండా ఆరోగ్యంగా ఉంటారని ఆ రకంగా తల్లిదండ్రులు విద్యార్థుల క్షేమాన్ని చూసుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉండాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దడిగే పద్మ, కెక్కెర్ల శ్రీదేవి, గుగులోతు అరుణ, ఆశ వర్కర్లు గుర్రం సునీత, గుర్రం ఇందిర, తల్లిదండ్రులు, అంగన్వాడి ఆశాలు, పిల్లలు పాల్గొన్నారు.



## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుండి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథాలో చేరిన నేతలు

**కోరుట్ల టౌన్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు, జగిత్యాల డివిజన్ కమిటీ నాయకులు, బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కామ్రేడ్ ఆరెల్లి భీమయ్య, డివిజన్ నాయకులు డి. శ్రీనివాస్, బీడీ వర్కర్ సీరియల్ సీనియర్ నాయకులు ఎండి జహీర్, పి. మహేందర్, ఎం. శంకర్ రాతూరి అశోక్ బుచ్చన్న స్వామి, హమీద్ లతో పాటు కార్యకర్తలకు సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా కండవలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ప్రజాపంతా రాష్ట్ర నాయకులు వి. ప్రభాకర్ నందిరామయ్య ఉమ్మడి జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ లు మాట్లాడుతూ.... సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీకి ప్రజా సంఘాలకు రాజీనామా చేసి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథాలో చేరడం జరిగింది అన్నారు. దేశంలో బలమైన వర్గ పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఉన్నది. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా పోరాటాలు నిర్మించి వాటిని తిప్పి కొట్టాలి. మే డే స్ఫూర్తితో అమరులు అందించిన త్యాగఫలంతో కార్మికులంతా 12 గంటల పని దినాలకు వ్యతిరేకంగా, కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా బలమైన కార్మిక పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. బీడీ కార్మికుల కోసం సమగ్రమైన చట్టాన్ని రూపొందించాలని బీడీ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . ఇంకా ఈ కార్యక్రమంలో ప్రజా పంథా జిల్లా నాయకులు జిందం ప్రసాద్, ఏఐపీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి. దేవారాం, సురేష్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ముత్తన్న, పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్, ఏ. నోస్ లు పాల్గొన్నారు.




## ప్రజల వద్దకు పోలీస్ గ్రీవెన్స్

**హనుమకొండ ఏప్రిల్ 29 ( ప్రజామంటలు):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు రాలేని సుదూర ప్రాంతాలకు చెందిన ప్రజల కోసం వారానికి ఒక రోజు మండల కేంద్రంలో పోలీస్ గ్రీవెన్స్ నిర్వహిస్తానని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. నెలవారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని శని వారం కాజీపేట లోని నిట్ కళాశాల సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. డిసిపి, ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ పరిధిలో నమోదైన కేసుల ప్రస్తుత స్థితి గతులతో పాటు, ఈ కేసుల్లోని నిందితుల అరెస్ట్, కేసుల దర్యాప్తు, రికవరీ, కోర్టులో పెండింగ్ వున్న కేసులు వాటి స్థితి గతులపై పోలీస్ కమిషనర్ కేసుల వారీగా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగితెలుసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులు పలు సూచనలు చేస్తూ ఎస్.హెచ్.ఓ లు పి.ఎస్. పరిధిలో గ్రామాలను సందర్శించి, గ్రామస్తులలో సమావేశమయివారి సమస్యలను అడిగి తెలుసుకోకాలని,గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందిగా ఉన్న బెల్టు షాపులను దృష్టి పెట్టాలి. అధికారులు స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల బాధను అర్థం చేసుకోవాలి. స్టేషన్ పరిధిలో చిన్న చిన్న సమస్యలపై తక్షణమే స్పందించాలి, స్థానిక సమస్యలను దృష్టి సారించాలన్నారు. నిస్వార్థంగా పని చేసి ప్రజల అభిమానాన్ని పొందాలని, తప్పుడు కేసులు నమోదు చేస్తే సహించనని, పక్షపాతంగా వ్యవహరించకుండా సమన్యాయం చేయాలని, ఇకపై పోలీసు స్టేషన్లలో వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారి ఒకే సమయంలో ఇరు పక్షాల వారితో మాట్లాడి సమస్యకు గల కారణాలు గుర్తించాలన్నారు. ఫిర్యాదులపై దర్యాప్తు కోసం డి.సి.పిలు, ఎసిపిలు సైతం గ్రామాలను సందర్శించి క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేయాలని కిందిస్థాయి అధికారుల పనితీరుపై అధికారుల పర్యవేక్షణ అవసరమని న్యాయానికి మొదటి పోలీస్ స్టేషన్ అని గుర్తించు కొని అధికారులు విధులు నిర్వర్తించాలన్నారు. కేసుల రివ్యూ కోసం అధికారులు సమయాన్ని కేటాయించాలి, స్టేషన్ అధికారులు మధ్యాహ్న సమయాల్లో స్టేషన్ లో అందుబాటులో వుండాలని. ఫిర్యాదారులు అందజేసే ఫిర్యాదులకు స్టేషన్లలో తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ లో రసీదు అందజేయాలి. పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. సైబర్ విభాగంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో డిసిపిలు మురళీధర్, అబ్దుల్ బారీ, కరుణాకర్, అదనపు డిసిపి పుష్పా రెడ్డి, ట్రైనీ ఐ.పి.ఎస్ అంకిత్ కుమార్ తో పాటు ఎసిపి లతో పాటు ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.



## విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**జగిత్యాల ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** జగిత్యాల సర్కిల్ పరిధి లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వారం రోజులపాటు విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎస్. ఈ సత్యనారాయణ తెలిపారు. శనివారం విద్యుత్ భవన్ లో విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్ ను ఎస్ ఈ సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎండి ఆదేశాల మేరకు మే 1 నుండి మే 7 వ తేదీ వరకు విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భద్రత వారోత్సవాల సందర్భంగా రైతులకు ప్రజలకు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఏవో తిరుపతయ్య, డీఈ టెక్నికల్ గంగారాం, ఏవో లక్ష్మణ్ , ఏడీఈ టెక్నికల్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఆర్యసమాజ్ ర్యాలీ

**సికింద్రాబాద్ ఏప్రిల్ 29 ( ప్రజామంటలు):** ఆర్య వీర్ దళ్ తెలంగాణ శాఖ, ఆర్య సమాజ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మేడిబావి, వ్యాస్ నగర్ లో డ్రగ్స్, లిక్కర్ లకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. మేడిబావి, వ్యాస్ నగర్ నుంచి వారాసిగూడ, సీతాఫల్ మండి మీదుగా ర్యాలీ కొనసాగింది. నేడు యువత డ్రగ్స్, మద్యపానం, ధూమపానం లాంటి దురాలవాట్లకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని ఆర్య సమాజ్ ప్రెసిడెంట్ ఎం.ఆర్. రవీందర్, ఆర్యవీర్ దళ్ ప్రాంతీయ సంచాలకులు డా.డీ. ధర్మతేజ పేర్కొన్నారు. రోజు,రోజుకి మహిళలు, పసిపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు మత్తుపదార్థాల వలనే అని వారు అన్నారు. గోవులను రక్షించి, గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, ఇంటింటా యజ్ఞం చేయడం వలన కాలుష్యాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 22 నుంచి ఆర్య సమాజ్ లో నిర్వహిస్తున్న యువక నిర్మాణ శిబిరంలో శిక్షణ పొందుతున్న యువతీ, యువకులు ర్యాలీలో పాల్గొని, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీలో ఆర్య సమాజ్ ప్రెసిడెంట్ ఎం.ఆర్.రవీందర్, ఆర్య వీర్ దళ్ తెలంగాణ ప్రాంత సంచాలకులు డా.ధర్మతేజ, ఆర్య సమాజ్ ప్రతినిధులు యశ్వంత్, భానుప్రకాశ్, ధర్మపాల్, వేదసింధు, విజయ్ పాల్, జయరాజ్ ఆర్య, శ్రావన్ కుమార్, కిరన్, లక్ష్మన్ ఆర్య, నారాయణ పాల్గొన్నారు.



# రైతులు, కౌలు రైతులు నష్టపోకుండా సర్వే నిర్వహించి నష్టపరిహారం అందిస్తాం

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**జనగామ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** అకాల వర్షాలు, పంటల నష్టాలు, ధాన్యం కొనుగోలు వంటి పలు అంశాల మీద జనగామ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం నాడు, అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దెబ్బ తిన్న పంటల నష్టాలను వెంటనే అంచనా వేసి ప్రభుత్వానికి పంపాలి. నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలి. రైతుల పంటలను ప్రభుత్వం పరంగా ఆఖరు గింజ వరకు కొనుగోలు చేయాలి. మక్కలను కూడా కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం కెసిఆర్ నిర్ణయాన్ని రైతులకు తెలిసేలా ప్రచారం చేయాలి. మక్కల కొనుగోలుకు ఏర్పాట్లు చేయాన్నారు. జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు, కౌలు రైతుకు సమానంగా నష్టపరిహారం అందిస్తామని, జిల్లాలో విద్యుత్ స్తంభాలు శిథిలావస్తుల్లో ఉన్న వాటిని గుర్తించి త్వరగా కొత్తవి వేయాలని పంట నష్టము ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కోసం వ్యవసాయ, రెవెన్యూ శాఖ సంబంధిత విభాగాల సిబ్బంది అప్రమత్తంగా ఉండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని రైస్ మిల్లర్లు రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని సూచించారు. జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ.... జిల్లాలో వడగండ్ల వాన వల్ల జరిగిన పంట నష్టం వరి పంట 44 166 ఎకరాలు, మామిడి 32 97 ఎకరాలు, మొక్కజొన్న 430 ఎకరాలు, కూరగాయలు 93 ఎకరాలు, పశువుల ప్రాణ నష్టం, 19 గృహాలు కూలడం జరిగినట్లు అంచనా వేయడం జరిగిందన్నారు. అట్టి ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయడానికి ప్రత్యేక బృందాలను నియమించామని అన్నారు, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో వడగళ్ల వాన వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేందుకు కృషి చేస్తామని కౌలు రైతు కూడా సమానంగా నష్టపరిహారం అందిస్తామని అన్నారు, పంట నష్ట



వివరాలు సంబంధిత అధికారులు కచ్చితంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దే సిద్ధిలింగం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రామిరెడ్డి, ఆర్డిఓ కృష్ణవేణి, డిఏఓ వినోద్ కుమార్, సిపిఓ ఇస్మాయిల్, డిఎస్ఓ ఎం.రోజా రాణి, డిఎం. సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకం

- సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

**హైదారాబాద్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** విద్వేష పూరిత ప్రసంగాలు చేసి సెక్యులరిజాన్ని దెబ్బతీస్తే తీవ్రమైన నేరంగా పరిగణించాలని అలాంటి వ్యక్తులపై కుల, వర్గం, మతంతో సంబంధం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్న సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమైందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. విద్వేష పూరిత ప్రసంగాలను కట్టడి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని వినోద్ కుమార్ తెలిపారు. దేశంలో సెక్యులరిజాన్ని కాపాడేందుకు సుప్రీంకోర్టు తాజా తీర్పు దోహదపడుతుందని వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు. రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కోర్టులు తీసుకున్నాయని, రాజ్యాంగాన్ని అనుసరించాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై కూడా ఉంటుందన్న విషయాన్ని మరువ కూడదు అని వినోద్ కుమార్ అన్నారు. దేశ లౌకికత్వంతో పాటు భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని, కానీ ఇటీవల కాలంలో దేశంలో అశాంతిని పురిగొల్పే విధంగా కొంతమంది వ్యక్తులు యత్నిస్తున్నారని, కొన్ని రాజకీయ పార్టీలు, పలు సంస్థలు వ్యవహరిస్తున్నాయని, ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు వెలువరించిన తాజా తీర్పు దేశ ప్రజాస్వామిక వ్యవస్థను కాపాడేందుకు దోహదపడుతుందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. సుప్రీం కోర్టు తీర్పు భారత దేశంలో శాంతిని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు, సెక్యులరిజాన్ని కాపాడేందుకు ఎంతో ఉపయోగపడుతుందని వినోద్ కుమార్ అన్నారు. విద్వేష పూరిత



ప్రసంగాలను ఎవరి ఫిర్యాదుతో సంబంధం లేకుండా సుమోటోగా తీసుకొని కేసులు నమోదు చేయాలని చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్న సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయమని, సుప్రీం కోర్టు తీర్పును సాగతిస్తున్నామని వినోద్ కుమార్ తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ సాధనే ధ్యేయంగా మలి దశ ఉద్యమానికి జాతి సన్నద్ధం కావాలి

- మిషన్ 50 ను విజయవంతం చేయాలి

**జనగామ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనే ధ్యేయంగా మలిదశ ఉద్యమానికి జాతి సన్నద్ధం కావాలని, పాలకుల మోసాన్ని ఎండగడుతూ జాతిని చైతన్యం చేస్తూ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టెందుకు గ్రామాలకు తరలుదాం అనే నినాదంతో మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపును అందుకొని మిషన్ 50 నీ విజయవంతం చేయాలనీ ఎం.ఎస్.పి. జాతీయ నాయకులు, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఎం.ఎస్.పి, ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.ఎఫ్,వి హెచ్ పి ఎస్, ఎం.ఇ.ఎఫ్ అనుబంధ విభాగాల జిల్లా సమీక్ష సమావేశం ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... దేశంలో ఏ సామాజిక వర్గం చేయని విధంగా మాదిగలు ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్లుగా రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైనది, ధర్మమైనదని న్యాయం, ధర్మం గెలువడమే సత్యమైతే, ఎస్సీ వర్గీకరణ పోరాటం కూడా అంతిమంగా గెలిచి తీరుతుందని అన్నారు. తెలంగాణాలో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదలై ఉద్యోగాల భర్తీ వేగంగా జరుగుతున్న ఈ కీలక సమయంలో ఎస్సి వర్గీకరణ లేకపోవడం వలన మాదిగ, మాదిగ ఉపకులాల విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నదనీ, అన్ని రంగాల్లో న్యాయబద్ధంగా రావాల్సిన వాటా దక్కక దగాకు గురవుతున్నందున పాలకులు తక్షణమే స్పందించి ఆలస్యం చేయకుండా 30 ఏళ్ల మాదిగల పోరాటానికి, 75 ఏండ్ల ఆకాంక్షకి న్యాయమైన ముగింపు ఇవ్వాల్సిన బాధ్యత బీజేపీ మీదనే ఉందని అన్నారు. అందుకోసం వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను విస్మరిస్తే జాతీయ స్థాయిలో బీజేపీ భారీ రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. ఎస్సి వర్గీకరణ చట్టబద్ధతతో పాటుగా రాజ్యాధికార సాధన కోసం జాతిని సిద్దం చేయాలనీ కోరారు. ఎం.ఎస్.పి, ఎమ్మార్పీఎస్ నాయకులందరూ గ్రామాలకు తరలాలనీ జాతికి జరుగుతున్న నష్టాన్ని ప్రజలకు తెలియజేస్తూ క్షేత్ర స్థాయిలో ఉద్యమాన్ని బలోపేతం చేయలనీ అన్నారు. నూతన నిర్మాణాలు చేస్తూ పాలకుల మోసాన్ని ఎండగడుతూ జాతి భవిష్యత్తే ధ్యేయంగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలనీ, 50 రోజుల పనిని నిర్దేశించుకొని మిషన్ 50 నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు ఏడవెల్లి సోమశేఖర్ మాదిగ, చుంచు రాజు మాదిగ, గుర్రం శ్యంశన్ మాదిగ, జిల్లా



కో ఇంచార్జి జెరిపోతుల సుధాకర్ మాదిగ, విహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, జనగామ మండల ఇంఛార్జి నీర్మాల భాస్కర్ మాదిగ, జిల్లా నాయకులు కొడిదేటి కుమార్ మాదిగ, గద్దల కిషోర్ మాదిగ, గువ్వల రవి మాదిగ, అల్వాల నర్సింగరావు మాదిగ, సందేన రవీందర్ మాదిగ, నలిమేల నాగరాజు మాదిగ, కొంపెల్లి అంబెద్కర్ మాదిగ, స్టే ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి శాడ ఏలియా మాదిగ, కొమ్మగాల్ల కృష్ణ మాదిగ, చిల్పూర్ మండల ఇంఛార్జి ఆరూరి శ్రీనివాస్ మాదిగ,బచ్చనపేట ఇంఛార్జి పాకాల కుమారస్వామి మాదిగ, గోవిందు ఇసాక్ మాదిగ, జీడి జీవన్ కుమార్ మాదిగ, అల్వాల రాజు మాదిగ, కొడకండ్ల నాయకులూ దయాకర్ మాదిగ, సురేశ్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం అంజయ్య, గడ్డం సోమరాజు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నేతలు అల్వాల రాజేష్ మాదిగ, రాజు మాదిగ, కరుణాకర్ మాదిగ, అంతగల మధు మాదిగ, వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే ఏ గ్రామమైనా అభివృద్ధి చెందుతుంది

### ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి

**చిగురుమామిడి ఏప్రిల్ 29 ( ప్రజామంటలు):** మండలంలోని గునుకుల పల్లె గ్రామంలో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.... ఏ గ్రామమైన అభివృద్ధి చెందాలంటే



కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకున్నప్పుడే ఆ గ్రామం అభివృద్ధి చెందుతుందని దీనికి నిదర్శనం ఈ గునుకులపల్లి గ్రామము అని తెలిపారు. మొన్నటి వరకు ఇందుర్తి గ్రామం తో కలిసి ఉన్న నూతన గ్రామ పంచాయతీ గునుకులపల్లి గ్రామానికి ఇప్పటికీ కుల మతాలకతీతంగా ఈ రెండు గ్రామాల సత్సంబంధాలు కలిసి ఉండడం సంతోషకర%మా% అని రెండు గ్రామాల ప్రజల ను అభినందించారు అనంతరం ఎంపీపీ తాసిల్దార్ కు ఇందుర్తి గ్రామ అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు బాబు గునుకుల పల్లె గ్రామంలో మాకు వ్యవసాయ భూములు ఉన్నాయని ప్రభుత్వ భూమి అయినా 50 సర్వే నెంబర్ తో పాటు 70 సర్వే నెంబర్ల లో ఇల్లు కట్టుకోవడానికి ఇండ్ల స్థలాలు ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. ఇందుర్తి గ్రామస్థుడైన రేషన్ డీలర్ సైతం అందే భూలక్ష్మి పరుశరాములు ఇదే గ్రామంలో రేషన్ షాప్ నిర్వహించడానికి స్థలం ఈప్పించాలని వారు సైతం వినతి పత్రం అందజేశారు ఎంపీపీ తాసిల్దార్ మాట్లాడుతూ మీ నివేశ స్థలాలు గురించి స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ తో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సయ్యద్ మోబిన్ అహ్మద్, ఎంపీడీవో నరసయ్య, గ్రామ సర్పంచ్ గునుకుల అమూల్య, మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ కూన పోశయ్య, వార్డు సభ్యులు లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదే రఘునాథ్ రెడ్డి అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శైలజ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, ఏఈఓ సతీష్, ఏఎన్ఎం కవిత, వీఆర్ఏ శ్రీకాంత్ దళిత సంఘ నాయకులు అందే బాబు, పోశయ్య, పరుశరాములు, తిరుపతి తదితరులు హాజరయ్యారు.

## చేసిన సేవలే ఉద్యోగికి గుర్తింపు నిస్తాయి

**సికింద్రాబాద్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** తన ఉద్యోగ పదవీకాలంలో తన వృత్తి నిబద్ధత, చేసిన సేవలే ఉద్యోగికి గుర్తింపును ఇస్తాయని నాచారం ఈ.ఎస్.ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కమల పేర్కొన్నారు. ఈ.ఎస్.ఐ. ఆసుపత్రిలో ఎం.ఎన్ .వో ( ఆక్సిజన్ యూనిట్ ) గా పనిచేస్తున్న బిందారపు శ్రీరాములు గౌడ్ పదవీ విరమణ సభకు సూపరింటెండెంట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతి ఉద్యోగి పదవీ విరమణ ఏదో ఒక రోజు చేయాల్సిందేనని, కాని తన ఉద్యోగ కాలంలో చేసిన పనులు, జాబ్ సంతృప్తి ఉద్యోగికి జ్ఞాపకాలుగా మిగులుతాయన్నారు. కరోనా పాండమిక్ లో పేషంట్లకు ఆక్సిజన్ సదుపాయం కల్పించడంలో ఎంతో నిబద్ధతతో పనిచేసిన ఆక్సిజన్ యూనిట్ మేనేజర్ శ్రీరాములు గౌడ్ ను అభినందించారు. ఇన్నాళ్ళు ఎంతో చక్కగా పనిచేసి నేడు పదవీ విరమణ చేస్తున్న శ్రీరాములు గౌడ్ శేష జీవితం ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడవాలని ఆకాంక్షించారు. ఆసుపత్రికి చెందిన పలువురు ఉద్యోగులతో పాటు శ్రీరాములు గౌడ్ చెల్లెలు తులసి, బావ బాలకృష్ణ లు ఆయన్ని మెమోంటో, శాలువాతో సత్కరించారు.



## డిఎస్పీ ప్రకాష్‌కు మాతృ వియోగం

### పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

**ఆదిలాబాద్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** జగిత్యాల డిఎస్పీ ప్రకాష్ తల్లి నర్సు భాయి అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి స్వగ్రామం ఆదిలాబాద్ జిల్లా బోధ్ గ్రామంలో వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి, డిఎస్పీ ప్రకాష్ ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

## జగిత్యాల మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**జగిత్యాల ఏప్రిల్ 29 (ప్రజా మంటలు) :** శనివారము రోజున జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక అద్యక్షులు గోలి శ్రీనివాస్ అధ్యక్షతన ఏప్రిల్ -2023 మాసము కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశములో చైర్పర్సన్ మాట్లాడుతూ పట్టణములో గతములో కంటే చాల అభివృద్ధి పనులు చేసుకున్నామని



తెలుపుతూ. ఇట్టి సమావేశములో ఆదాయ వ్యయములు, పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికులకు 2023-24 సం.నకు యూనిఫామ్స్, సబ్బులు, నూనె, చెప్పులు మరియు చీపుర్లు కొనుగోలు చేయుట, మోచి బజార్ శ్మశాన వాటిక యందు సి.సి.ప్లాట్ ఫారం నీటి సరఫరా సమకూర్చుట, టౌన్ హాల్ నుండి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వరకు పైప్ లైన్ వేయుట, త్వరలో బీరయ్య జాతర ఉత్సవాలు ఉన్నందున వాటి నిర్వాహణ ఏర్పాట్లు, వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భముగా నిర్వాహణ ఏర్పాట్లు చేయుట, ఓల్డ్ బస్ స్టాండ్ చౌరాస్తా నుండి సులబ్ కాంప్లెక్స్ ముందు వరకు ఆర్.సి.సి. మురికి కాలువ నిర్మాణము, స్లాటర్ హౌస్ యందు బీఫ్ షాప్స్ నిర్మాణము, ఎస్.కె.ఎన్.ఆర్. డిగ్రీ కాలేజీ వాకింగ్ ట్రాక్ వద్ద, చిలుక వాడలో, ఎం.ఆర్.ఓ. ఆఫీస్ వద్ద తెలంగాణా క్రీడా ప్రాంగణములు ఏర్పాటు చేయుటకు రూ.80.00 లక్షల నిధులు కేటాయించడము జరిగినది.ఇట్టి సమావేశములో (32) అజెండా అంశములు ప్రవేశ పెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదము తెలుపడం జరిగింది. పలువురు గౌరవ సభ్యులు పలు సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకరాగా అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించడము జరిగినది.ఇట్టి సమావేశములో గౌరవ కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ కమీషనర్ బి. నరేష్, మునిసిపల్ ఇంజనీర్ జె. రాజేశ్వర్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు శరణ తేజ, అనిల్, టి.పి.ఓ. శ్రీనివాస్, టి.పి.ఎస్. జి.తెజశ్విని, సానిటరీ ఇన్స్ పెక్టర్ బాల యెల్లం, జె.ఏ.ఓ. గణేష్, మునిసిపల్ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com